RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -210 పేజీలు - 08 వెల - 04/-

గురువారం 29 మే 2025

# ఏపీ, తెలంగాణ రెండు సమానమే...

## టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

### మహానాడు వేదికగా ఏకగ్రీవ ఎన్నిక

- ఎన్నికను ప్రకటించి..ప్రమాణం చేయించిన వర్ల రామయ్య
- బాబుకు మద్దతుగా పలువురు నామినేషన్లు
- గత 30 ఏళ్లుగా వరుసగా ఎన్నికవుతూ వస్తున్న చంద్రబాబు
- శక్తి ఉన్నంత వరకు ప్రజలకోసం పనిచేస్తానని బాబు హామీ
- శాంతిభద్రతల పరిరక్షణే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం
- రాయలసీమ, ఉత్తరాంధ్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికలు

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత 30 ఏళ్లుగా పార్టీ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన, కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు రెండవ రోజున మరోసారి ఈ పదవికి ఎంపికయ్యారు. పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య, చంద్రబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రగతికి సంబంధించిన పలు అంశాలపై స్పష్టతనిచ్చారు.



**కడప,మే 28 ఆంధ్ర ప్రగతి:** ముందుగా, తనను ఏకగ్రీవంగా ఎన్నుకుని గురుతర బాధ్యతను అప్పగించిన పార్టీ నేతలు, కార్యకర్తలందరికీ చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. "తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం, బలగం" అని ఆయన ఉద్ఘాటించారు. కడప మహానాడు విజయవంతం కావడం పట్ల, ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఈ మహానాడులో ఆరు తీర్మానాలు, అర్థవంతమైన చర్చల ద్వారా రాబోయే 40 ఏళ్లకు ప్రణాళికలు రచించుకున్నామని, ప్రపంచపటంలో తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలబెట్టే సత్తా ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహానాడుకు ప్రకృతి కూడా సహకరించిందని పేర్కొన్నారు.

మిగతాది 2,3లో...

## యువగళం పై పుస్తకం

### మహానాడు వేదికపై ఆవిష్కరించిన చంద్రబాబు



**కడప,మే 28 ఆంధ్ర ప్రగతి** వైకాపా అరాచక పాలనపై గళమెత్తుతూ తాను చేపట్టిన యువగళం పాదయాత్ర విశేషాలతో రూపొందించిన 'ద వాయిస్ ఆఫ్ పీపుల్' పుస్తకావిష్కరణ మహానాడు వేదికపై జరిగింది. తొలి ప్రతిని యువనేత నారా లోకేశ్ సీఎం చంద్రబాబుకు అందజేశారు. 2023 జనవరి 27న కుప్పం శ్రీవరదరాజస్వామి పాదాలచెంత నుంచి ప్రారంభించి 226 రోజులపాటు– లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఏపీ రాజకీయాలను మిగతాది 2లో...

## చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం?

- కడప జిల్లా కంబాలదిన్నెలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య
- ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- బంధువే ఈ దారుణానికి పాల్పడటం సమాజానికి సిగ్గుచేటని పవన్ ఆవేదన
- నిందితుడిని శిక్షించి, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని పిలుపు



2లో

## రాజ్యసభకు కమల్ హాసన్

- 2024 లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్‌ఎంకు రాజ్యసభ సీటు
- కమల్ హాసన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ డీఎంకే ప్రకటన
- రాజ్యసభలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 8 స్థానాలకు వచ్చే నెల 19న ఎన్నికలు
- ఇందులో తమిళనాడు నుంచి 6, అసోం నుంచి 2 స్థానాలు



2లో

# ఖరీఫ్ పంటలకు మద్దతు ధర

**2025-26 ఖరీఫ్‌కు 14 పంటల కనీస మద్దతు ధర పెంపు**

**వరి ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ. 2,369కి చేరింది**

**నైజర్‌సీడ్‌కు అత్యధికంగా రూ. 820 పెరుగుదల**

**సవరించిన వడ్డీ రాయితీ పథకం కొనసాగింపునకు ఆమోదం**

**కిసాన్ క్రెడిట్ కార్డుపై రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు**



**మే 28 ఆంధ్ర ప్రగతి**
దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2025–26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను (ఎంఎస్‌పీ) పెంచుతూ బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. మిగతాది 2లో...

## ఏదో ఒకరోజు చంద్రబాబును లోకేశ్ గద్దె దించుతారు: పేర్నినాని

**సీఎం చంద్రబాబును ఉద్దేశించి మాజీ మంత్రి మరోసారి సంచలన వ్యాఖ్యలు**

**ఎన్‌టీఆర్‌ను చంద్రబాబు వెన్నుపోటు పొడిచారన్న పేర్నినాని**

**చంద్రబాబు చేసిన పాపాలు ఊరికే పోవని వ్యాఖ్య**

**ఆ పాపాల వల్లే పై నుంచి ఎన్‌టీఆర్ లోకేశ్‌తో బాబు కాళ్లు లాగిస్తున్నారని విమర్శ**



4లో

## ఉద్రిక్తతల మధ్య సరిహద్దుల్లో మాక్ డ్రిల్



**పాక్ సరిహద్దు జిల్లాల్లో మే 29న మాక్ డ్రిల్‌కు భారత ప్రభుత్వం సన్నాహాలు**

**గుజరాత్, పంజాబ్, రాజస్థాన్, జమ్ము కశ్మీర్‌లలో ప్రజలకు అవగాహన కార్యక్రమం**

**అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరుపై స్థానికులకు శిక్షణ**

**మే 28 ఆంధ్ర ప్రగతి**
పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకుంటున్న రాష్ట్రాల్లోని జిల్లాల్లో ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలనే దానిపై అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా మే 29వ తేదీన ఒక మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమం ద్వారా సరిహద్దు ప్రాంతాలమిగతాది 2లో...

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్





**ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం**

**కెసిఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు**

**కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాల భర్తీ**

**బిఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడికక్కడ నిలదీయండి**

**చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హితవు**

**ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతులు అందించిన రేవంత్**

**హైదరాబాద్,మే 28 ఆంధ్ర ప్రగతి**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు.మిగతాది 2లో...

## టీడీపీ తెలుగు డ్రామా పార్టీ

- సత్తా అంటే జగన్‌ను తిట్టడం కాదు
- సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు
- సత్తా అంటే సూపర్ సిక్స్ హామీల అమలు
- ఎవరి ఇంటికైనా వెళ్లి హామీల గురించి అడగ గలరా
- మహానాడుపై జగన్ సూటి ప్రశ్న



2లో

## చిన్నారులపై అఘాయిత్యాలు
# ఇంకా ఎంతకాలం?

- కడప జిల్లా కంబాలదిన్నెలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య
- ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి

**అమరావతి,మే 28 ఆంధ్ర ప్రగతి**

వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో నాలుగు రోజుల క్రితం జరిగిన మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని పసిమొగ్గపై బంధువుగా చెప్పబడుతున్న వ్యక్తే ఈ ఘాతుకానికి పాల్పడటం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయమని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వార్త తన హృదయాన్ని తీవ్రంగా కలచివేసిందని, సమాజంగా మనం ఎక్కడ విఫలమవుతున్నామనే ప్రశ్న మన ముందు నిలిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం? యావత్ సమాజం తలదించుకునే ఆకృత్యానికి పాల్పడిన అటువంటి నరరూప మృగాళ్ళను కఠినంగా శిక్షించాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. "గతంలో కథువాలో ఆసిఫా అనే చిన్నారిపై జరిగిన దారుణమైన అఘాయిత్యం, హత్య ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. అప్పుడు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాటం చేశాను. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని బలంగా కోరుకున్నాను. అయినా మళ్లీ ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయంటే, నిందితుల్లో చట్టం నుంచి తప్పించుకోవచ్చనే ధీమా కారణం కావొచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ దారుణానికి పాల్పడిన కిరాతకుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నారని పవన్ కల్యాణ్ వెల్లడించారు. నిందితుడికి అత్యంత కఠినంగా శిక్ష పడేలా చూడాలని, భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక చర్యలకు పాల్పడాలంటేనే భయం పుట్టేలా చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులను, డీజీపీని, హెూంశాఖ మంత్రి అనిత గారిని ఆయన కోరారు.

చిన్నారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పవన్ కల్యాణ్, నిందితులకు కఠిన శిక్ష పడేలా కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. చిన్నారులపై జరుగుతున్న ఇలాంటి అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి సమాజం మొత్తం మేల్కోవాల్సిన అవసరం ఉందని, దోషులకు కఠిన శిక్షలు విధించడం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలను నివారించగలమని ఆయన అభిప్రాయపడ్డారు.



# రాజ్యసభకు కమల్ హాసన్

**అమరావతి,మే 28 ఆంధ్ర ప్రగతి**



ప్రముఖ సినీనటుడు, మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖరారైంది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు రాజ్యసభ సీటు కేటాయించారు. ఇందులో భాగంగా కమల్ హాసన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ డీఎంకే బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది.రాజ్యసభలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 8 స్థానాలకు వచ్చే నెల 19న ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో తమిళనాడు నుంచి 6, అసోం నుంచి 2 స్థానాలు ఉన్నాయి. తమిళనాడులో ఈ స్థాయిలో డీఎంకేకు 134 మంది శాసనసభ్యులు ఉన్న నేపథ్యంలో ఆరు సీట్లలో నాలుగు డీఎంకేకు, మిగిలిన రెండు అన్నాడీఎంకేకు దక్కే అవకాశాలు ఏన్నాయి.ఈ నేపథ్యంలో బుధవారం డీఎంకే తన నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. వారిలో కమల్ కూడా ఉన్నారు. మిగిలిన ముగ్గురు అభ్యర్థులు.. ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు విల్సన్, ప్రఖ్యాత రచయిత సల్మా, ఎస్.ఆర్. శివలింగం. దీంతో కమల్ హాసన్ రాజ్యసభలో అడుగుపెట్టడం ఖాయమేనని చెప్పవచ్చు.2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో కమల్ హాసన్ తన పార్టీ ఎంఎన్ఎం ద్వారా ఇండియా కూటమికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా డీఎంకే - ఎంఎన్ఎం మధ్య ఒక అంగీకారం జరిగినట్లు తమిళ మీడియా కథనాలు వెల్లడించాయి. కమల్ హాసన్‌కు 'లోక్‌సభకు పోటీ చేయాలా? లేక రాజ్యసభకు వెళ్లాలా?' అనే ఎంపికను డీఎంకే ఇచ్చినట్లు సమాచారం. చివరికి కమల్ రాజ్యసభ వైపు మొగ్గు చూపినట్లు ఆ కథనాల ప్రకారం తెలుస్తోంది.

# టీడీపీ తెలుగు డ్రామా పార్టీ



**అమరావతి,మే 28 ఆంధ్ర ప్రగతి**

కడప వేదికగా టీడీపీ మహానాడు జరుగుతోన్న వేళ.. ఆ పసుపు పండుగపై వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. మహానాడు పెద్ద డ్రామాగా అభివర్ణించిన ఆయన.. దమ్మంటే కడపలో మహానాడు పెట్టడంకాదు...రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పనిచేశామని టీడీపీ వాళ్లు ధైర్యంగా చెప్పుకోగలరా..అని ప్రశ్నించారు. టీడీపీ వాళ్లు ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ప్రతి ఇంట్లో ఉన్నాయి.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తారని పేర్కొన్నారు. చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నాడు.. టీడీపీ తెలుగు డ్రామా పార్టీ అంటూ కొత్త నిర్వచనం చెప్పారు.. సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు.. ఇచ్చిన హామీలు నెరవేర్చడం నిజమైన సత్తా అవుతుంది.. కడపలో మహానాడు పెట్టి.. జగన్‌ను తిట్టడం సత్తా ఎలా అవుతుందని నిలదీశారు. రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో అందరూ చూస్తున్నారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. చంద్రబాబు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు జగన్.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.. చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలని అని విమర్శించారు.. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చి ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగి, తీవ్ర సంక్షోభం ఉన్నా.. ఏరోజు కూడా వాటిని సాకులుగా చూపించలేదు.. ప్రజలకు చేయాల్సిన మేలు చేయకుండా పక్కనపెట్టలేదు.. ఎన్ని సమస్యలున్నా ప్రజలకు సంతోషంగా మేలు చేశాం.. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చాం.. సీఎం కార్యాలయం నుంచి ప్రతి కార్యాలయంలోనూ కూడా మేనిఫెస్టో పెట్టాం.. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ దాన్ని అమలు చేసేట్టు-గా చేశాం.. 99శాతం హామీలను అమలు చేశాం.. అంత గొప్పగా ప్రజలకు మేలు చేశాం.. అందుకనే అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశామని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

# ఖరీఫ్ పంటలకు మద్దతు ధర

(మొదటి పేజి తరువాయి)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) ఈ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. పెంచిన ధరల ప్రకారం, సాధారణ రకం వరి ధాన్యం కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 69 పెరిగి రూ. 2,369కి చేరింది. అదే విధంగా 'ఏ' గ్రేడ్ రకం వరి ధాన్యం ధర క్వింటాల్‌కు రూ. 2,389గా నిర్ధారించారు. ఈసారి అత్యధికంగా నైజర్‌సీడ్ (ఒడిసలు) ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ. 820 పెరిగింది. ఆ తర్వాతి స్థానాల్లో రాగి (రూ. 596), పత్తి (రూ. 589), నువ్వులు (రూ. 579) ఉన్నాయి. మొక్కజొన్న ఎంఎస్‌పీ రూ. 2,225 నుంచి రూ. 2,400కు పెరిగింది. నూనెగింజల విషయానికొస్తే, వేరుశనగపై రూ. 480, పొద్దుతిరుగుడు విత్తనాలపై రూ. 441, సోయాబీన్‌పై రూ. 436 చొప్పున మద్దతు ధరను పెంచారు. పప్పుధాన్యాలలో కంది మద్దతు ధర రూ. 450, పెసరపప్పు రూ. 86 పెరగ్గా, మినుములకు రూ. 400 అదనంగా లభించనుంది.

రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయ రంగంలో ఇబ్బందులను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుందని తెలుస్తోంది. జూన్‌లో ప్రారంభమయ్యే రుతుపవనాల సాగు సీజన్‌కు ముందే ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. ఇది రైతులు ఏ పంటలు వేయాలనే విషయంలో నిర్ణయం తీసుకోవడానికి దోహదపడుతుంది. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పటికీ, రైతులకు కనీస గిట్టుబాటు ధర లభించేలా ఎంఎస్‌పీ భరోసా కల్పిస్తుంది.కనీస మద్దతు ధరల పెంపుతో పాటు, సవరించిన వడ్డీ రాయితీ పథకాన్ని (%వీ×ూూ%) 2025-26 ఆర్థిక సంవత్సరానికి కూడా కొనసాగించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ పథకం కింద రైతులకు ఇచ్చే స్వల్పకాలిక రుణాలపై ప్రస్తుతం ఉన్న 1.5% వడ్డీ రాయితీ యథాతథంగా కొనసాగుతుంది. కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) ద్వారా రైతులకు సులభంగా రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. దీని కింద రైతులు రూ. 3 లక్షల వరకు స్వల్పకాలిక రుణాలను 7% వడ్డీకే పొందవచ్చు. ఇందులో 1.5% ప్రభుత్వం రాయితీగా భరిస్తుంది. దీంతో రుణాలిచ్చే బ్యాంకులకు, సంస్థలకు భారం తగ్గుతుంది. అంతేకాకుండా, తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే రైతులకు అదనంగా 3% ప్రోత్సాహక రాయితీ (%ూ=×%) లభిస్తుంది. దీనివల్ల రైతులకు కేవలం 4% వడ్డీకే రుణం అందుబాటులోకి వస్తుంది. పశుసంవర్ధక లేదా మత్స్య పరిశ్రమ కోసం రుణాలు తీసుకునే వారికి రూ. 2 లక్షల వరకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది.

# ఉద్రిక్తతల మధ్య సరిహద్దుల్లో మాక్ డ్రిల్

ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు వారిని సన్నద్ధం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా తెలుస్తోంది.పంజాబ్, గుజరాత్, రాజస్థాన్‌లతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ము కశ్మీర్‌లోని ఎంపిక చేసిన సరిహద్దు జిల్లాల్లో ఈ మాక్ డ్రిల్‌ను చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సూచనలు జారీ చేసినట్లు సమాచారం. ఇటీవల పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రవాద దాడి అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల దృష్ట్యా పౌరుల సంసిద్ధతను పెంచడం అత్యవసరమని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.కాగా, పౌర సన్నద్ధతను సమీక్షించేందుకు 'ఆపరేషన్ అభ్యాస్' పేరిట మే 7వ తేదీన దేశవ్యాప్తంగా ఒక మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. అదే రోజున, భారత సైనిక దళాలు 'ఆపరేషన్ సిందూర్'ను కూడా చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్ భూభాగంపై, పీవోకేలోని ఉగ్రవాద శిబిరాలు, సైనిక స్థావరాలపై భారత దళాలు దాడులు చేసి వాటిని ధ్వంసం చేశాయి.

# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు-.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్స్‌లర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు-న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను సిఎ ఆసక్తిగా తిలకించారు.

# ఏపీ, తెలంగాణ రెండు సమానమే...

(మొదటి పేజి తరువాయి)

హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి, సైబరాబాద్‌ను సృష్టించింది టీడీపీయేనని, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు రెండూ తనకు సమానమేనని చంద్రబాబు అన్నారు. 47 ఏళ్లుగా ఆదరించిన ఆంధ్రప్రదేశ్ రుణం తీర్చుకోవాలనే రాత్రింబవళ్లు శ్రమిస్తున్నానని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించి రైతుల రుణం తీర్చుకోవడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. అమరావతిని ప్రజారాజధానిగా నిర్మించేందుకు ప్రాజెక్టులను పట్టాలెక్కించామని, తన హైకమాండ్ అయిన కార్యకర్తలు, ప్రజల ఆశీస్సులతో ఒక్కొక్కటిగా అన్నీ సాధిస్తామని చెబుతూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

**శాంతిభద్రతల పరిరక్షణ %-% గంజాయిపై ఉక్కుపాదం**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందని, గంజాయి, డ్రగ్స్ వంటివి విచ్చలవిడిగా రాజ్యమేలాయని ఆరోపించారు. "వైసీపీ హయాంలో ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు ఒక కుటీర పరిశ్రమగా మారింది. గత ప్రభుత్వ అధినేతే తన బాబాయ్‌ను హత్య చేయించి, ఆ నిందను నాపై మోపే ప్రయత్నం చేశారు," అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నక్సలిజం, ఫ్యాక్షనిజం, రౌడీయిజాన్ని రూపుమాపిన ఘనత టీడీపీదేనని గుర్తుచేశారు.

"శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా సరే, కఠినంగా శిక్షిస్తాం, చండశాసనుడిలా వ్యవహరిస్తా" అని హెచ్చరించారు.

**రాయలసీమ సస్యశ్యామలం %-% జలవనరుల అభివృద్ధి**

రాయలసీమను కరవు సీమగా, ఎడారి సీమగా మారనీయబోమని చంద్రబాబు హామీ ఇచ్చారు. తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని, తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వాటిని మరింత ముందుకు తీసుకెళ్లానని తెలిపారు. ఉద్యాన పంటలతో అనంతపురం జిల్లా నేడు ఆర్థికంగా ముందంజలో ఉండటానికి టీడీపీ ప్రభుత్వ కృషే



కారణమన్నారు. ఈ ఏడాది రాయలసీమ నీటి ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.3,800 కోట్లు కేటాయించామని, పోలవరం తర్వాత అత్యధిక నిధులు ఖర్చు చేస్తున్న ప్రాజెక్టు హంద్రీనీవానే అని వివరించారు. వెలిగొండ ప్రాజెక్టును కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామన్నారు.

తెదేపా జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మహానాడు వేదికగా పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య ప్రకటించారు. అనంతరం ఆయన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీనేతలు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. 1995లో మొదటి సారిగా చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టారు. గత 30 ఏళ్లుగా అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెదేపాలో ప్రతి రెండేళ్ల కోసారి అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుంది. టీ-డీపీ నాయకులంతా ఆయన్ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 1995లో చంద్రబాబు తొలిసారి తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవుతున్నారు. మహానాడు రెండవ రోజున పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి చంద్రబాబు నామినేషన్లను పలువురు నేతలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు పార్టీ నేతలంతా మద్ధతు తెలిపారు. దీంతో చంద్రబాబు నాయుడు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చంద్రబాబును జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య మహానాడు వేదికపై ప్రకటించారు. చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టాక.. కడపతో కలుపుకుని ఇప్పటి వరకు 25 మహానాడులు నిర్వహించారు. కరోనా నేపథ్యంలో రెండేళు జూమ్ ద్వారా మహానాడు నిర్వహించారు. చంద్రబాబును 12వ సారి టీడీపీ అధినేతగా మహానాడు ఎన్నుకుంది. అనంతరం జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుతో వర్ల రామయ్య ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దేవుడు ఇచ్చిన శక్తితో పార్టీని సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. మరోసారి జాతీయ అధ్యక్షుడిగా ఎన్ని-కై-న అనంతరం మహానాడులో పార్టీ శ్రేణులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెదేపా ఉంటుంది. నా బలం, బలగం తెదేపా. నాపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. మహానాడులో ఆరు శాసనాలపై అర్థవంతంగా చర్చలు జరిగాయి. రాబోయే 40 ఏళ్లకు ప్రణాళిక రచించుకున్నాం. నక్సలిజం రూపుమాప డానికి నిరంతరం పోరాడిన పార్టీ తెదేపా. రాయలసీమలో ఫ్యాక్షనిజం తుదముట్టించి అభివృద్ధికి బాటలు పరిచాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు..రత్నాల సీమగా మారుస్తానని చెప్పాం. కోనసీమ కంటే సంపదలో అనంతపురం ముందుండడానికి తెదేపా కారణం. హైదరాబాద్‌లో మత ఘర్షణలను పూర్తిగా కట్టడి చేశాం. తెదేపా అధికారంలో ఉంటే అందరికీ రక్షణ ఉంటుంది. 2027 నాటికి పోలవరం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. హంద్రీనీవా కింద చివరి భూములకు నీళ్ల కోసం రూ.3,800 కోట్లు- ఖర్చు చేశాం. పోలవరం తర్వాత హంద్రీనీవాకు భారీగా ఖర్చు చేస్తున్నాం. వెలిగొండతో పాటు-మిగతా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం అని చంద్రబాబు అన్నారు.

# యువగళం పై పుస్తకం

మలుపుతిప్పింది.2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు- 3,132 కి.మీ మేర జైత్రయాత్రలా సాగింది. పాదయాత్రలో తనకు ఎదురైన అనుభవాలు, యాత్రను అడ్డగించేందుకు నాటి వైకాపా ప్రభుత్వం అడుగడుగునా సృష్టించిన అడ్డంకులు, ఆనాటి అరాచకపాలనలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, కన్నీటిగాథలను ఈ పుస్తకంలో సచిత్రంగా కళ్లకు కట్టినట్లుగా చూపారు. పుస్తకాన్ని ఆసక్తిగా తిలకించిన చంద్రబాబు.. యువనేత లోకేశ్‌ను అభినందించారు. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజల్లో చైతన్యం నింపారని, ఆనాటి అనుభవాలను పుస్తకరూపంలో తేవడం బాగుందంటూ ప్రశంసించారు.







# సీమను సుభిక్షం చేస్తా..

## భావి నాయకత్వాన్ని సిద్ధం చేస్తున్నాం: బాబు

**తప్పు చేస్తే ఎవరైనా శిక్షార్హులే: సీఎం**
**చండశాసనుడిగా వ్యవహరిస్తా.. టీడీపీ హయాంలోనే శాంతిభద్రతలు**
**నక్సలిజం, ఫ్యాక్షనిజం, రౌడీయిజాన్ని రూపుమాపాం**
**జగన్ జమానాలో ప్రజల ఆస్తులకు రక్షణ లేదు.. నేరాలను వ్యవస్థీకృతం చేశారు**
**గ్రామస్థాయి పరిశ్రమగా గంజాయి సాగు.. గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తే ఆస్తులు జప్తు**
**సీమను సుభిక్షం చేస్తా.. ఈ ఏడాది రూ.3,800 కోట్లతో సీమ ప్రాజెక్టుల అభివృద్ధి**
**10 రోజుల్లో కడప ఉక్కుకు శంకుస్థాపన.. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ**
**బనకచర్ల అనుసంధానంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకూ నీరు**
**సముద్రంలోకి పోయే నీరే వాడుకుంటున్నాం.. బీఆర్ఎస్‌వి లేనిపోని విమర్శలు**
**తెలంగాణ ప్రాజెక్టులు కడితే మేం అభ్యంతరం చెప్పలేదు**
**2027కి పోలవరం ప్రాజెక్టు పూర్తి.. ఫైనాన్షియల్ హబ్‌గా ఉత్తరాంధ్ర**
**అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్.. క్లీన్, గ్రీన్, ఎనర్జీ హబ్‌గా రాష్ట్రం**
**రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు.. 7.5 లక్షల మందికి ఉద్యోగాలు**
**కరెంటు చార్జీలు పెంచం.. మహానాడు 2వ రోజు ముగింపు ప్రసంగం**



కడప,**మే 28 ఆంధ్ర ప్రగతి:**
తప్పు చేస్తే ఎవరైనా శిక్షార్హులేనని, ఎవరినీ వదిలిపెట్టేది లేదని సీఎం చంద్రబాబు తేల్చిచెప్పారు. టీడీపీ హయాంలోనే శాంతిభద్రతలు నియంత్రణలో ఉంటాయన్నారు. నక్సలిజం.. ఫ్యాక్షనిజం, రౌడీయిజాన్ని రూపుమాపిన పార్టీ తెలుగుదేశం అని స్పష్టంచేశారు. ప్రపంచంలో తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలబెట్టే శక్తిసామర్థ్యాలు ఒక్క టీడీపీకే ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కడప మహానాడులో రెండో రోజు బుధవారం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఆయన ముగింపు ప్రసంగం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజల ఆస్తులకు రక్షణ లేదన్నారు. గంజాయి, డ్రగ్స్ రాజ్యమేలాయని.. ఏజెన్సీలో గంజాయి సాగు గ్రామస్థాయి పరిశ్రమగా మారిందని చెప్పారు. నేరాలను వ్యవస్థీకృతంగా మార్చేశారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలోని అధినేతే సొంత బాబాయిని చంపి ఆ నిందను తనపై వేశారన్నారు. 'శాంతిభద్రతలను కాపాడే బాధ్యత మన కూటమి ప్రభుత్వంపై ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దు. శాంతిభద్రతలను ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దు, ఇది నా పార్టీ కుటుంబసభ్యులకు నేను చేస్తున్న విజ్ఞప్తి. తప్పుచేసిన వారు ఎవరైనా వదిలిపెట్టేది లేదు. వారి పట్ల చండశాసనుడిలా వ్యవహరిస్తా. గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తే వారి ఆస్తులను జప్తు చేస్తాం. అలా జప్తు చేసిన ఆస్తులను బాధితుల కోసం వినియోగిస్తాం' అని చెప్పారు. ఇంకా ఏం చెప్పారంటే..

### ఎడారి సీమ కానివ్వను..

రాయలసీమ సుభిక్షానికి ప్రాజెక్టులు చేపట్టాం. సీమను కరువుసీమగా, ఎడారి సీమగా కానివ్వనని హామీ ఇస్తున్నా. తెలుగుగంగ, హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆర్. నేను బాధ్యతలు చేపట్టాక వాటిని మరింత ముందుకు తీసుకెళ్లాం. ఈ ఏడాది రూ.3,800 కోట్లతో రాయలసీమ నీటి ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తున్నాం. పోలవరం తర్వాత ఆ స్థాయిలో నిధులు ఖర్చు చేస్తున్న ప్రాజెక్టు హంద్రీ-నీవా. ఉద్యాన పంటలతో ఇప్పుడు అనంతపురం సంపదలో ముందంజలో ఉందంటే దానికి కారణం టీడీపీయే. వెలిగొండ ప్రాజెక్టును కూడా ప్రాధాన్య క్రమంలో పూర్తి చేయబోతున్నాం. 2027 డిసెంబరు నాటికి పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు ఇచ్చి రైతుల రుణం తీర్చుకోవడమే నా లక్ష్యం. సీమలో రక్షణ పరిశ్రమల కోసం కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నాం. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పెడతాం. సీమను హార్టీకల్చర్ హబ్‌గా, హైటెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దుతాం. తిరుమల, శ్రీశైలంలాంటి దివ్యక్షేత్రాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం. 10 రోజుల్లో కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తాం. 3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మాణం చేపడతాం. జిందాల్ సంస్థ నిర్మించే ఈ స్టీల్ ప్లాంట్‌తో 3వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. దీనికి శంకుస్థాపనతోపాటు ప్రారంభోత్సవం కూడా నేనే చేస్తా. వంశధార నుంచి పెన్నా వరకు నదులన్నీ అనుసంధానించాలన్నదే నా లక్ష్యం. తద్వారా తెలుగు నేలకు జలహారతి ఇచ్చి, ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటాం.

### రెండు రాష్ట్రాలూ నాకు సమానమే

పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు ద్వారా ఏపీలోని అన్ని ప్రాంతాలకు నీరిచ్చేలా కార్యాచరణ రూపొందించాం. పోలవరం నుంచి కృష్ణానదికి.. అక్కడి నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు.. అక్కడి నుంచి బనకచర్లకు నీటిని తరలిస్తాం. ఈ అనుసంధానం పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రమే మారిపోతుంది. సముద్రంలోకి వృధాగా పోయే నీటిని వాడుకుంటే తెలంగాణకూ లాభమే. బీఆర్ఎస్ దీనిపై లేనిపోని విమర్శలు చేస్తోంది. గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులు కడితే మేమెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలూ నాకు సమానమే. దేశంలో ఎక్కువ ఆదాయం వచ్చేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దింది కూడా టీడీపీయే. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు, నియోజకవర్గాలు అభివృద్ధి కావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఉత్తరాంధ్రను ఫైనాన్షియల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం కాకుండా చేశాం. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ పెడుతోంది. అక్కడ మరో ఉక్కు నగరం తయారవుతుంది. విశాఖలో రైల్వే జోన్, ఫార్మాసిటీ, ఫార్మా జోన్ తయారవుతున్నాయి. భోగాపురం విమానాశ్రయం, మెట్రోలాంటి ప్రాజెక్టులు కూడా పూర్తవుతాయి. రాయలసీమను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపే బాధ్యత టీడీపీదే. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం. అమరావతి, విశాఖ, రాజమండ్రి, తిరుపతి, అనంతపురంలో రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. 43 ఏళ్లుగా ఆదరిస్తున్న ఆంధ్ర ప్రజల రుణం తీర్చుకోవాలనే రాత్రీపగలు కష్టపడి పనిచేస్తున్నాను. భవిష్యత్ అంతా టూరిజానిదే. రాబోయే ఇజం టూరిజమేనని గతంలోనే చెప్పా. గండికోటను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ రాష్ట్ర ప్రాజెక్టులకు నిధులు సాధించేందుకే ప్రయత్నాలు చేస్తున్నాం. పోలవరానికి రూ.12 వేల కోట్లు, రైల్వే జోన్ సాధించాం. అమరావతిని ప్రజారాజధానిగా నిర్మించేందుకు ప్రాజెక్టులను పట్టాలెక్కించాం. ఉచిత గ్యాస్ సిలిండర్ మూడో విడత డబ్బులు కూడా మహిళల ఖాతాల్లో ముందుగానే వేస్తాం. 2014నాటికి 22 మిలియన్ యూనిట్ల కరెంటు కొరత ఉంటే.. సంస్కరణలు తెచ్చి మిగులు రాష్ట్రంగా మార్చాం. 2019లో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలన్నీ రద్దు చేసి వ్యవస్థను వైసీపీ సర్వనాశనం చేసింది. విద్యుత్ కొరత లేకుండా శాశ్వత పరిష్కారం దిశగా ఏపీని క్లీన్, గ్రీన్, ఎనర్జీ హబ్‌గా రూపొందిస్తున్నాం. కరెంటు చార్జీలు పెంచబోమని పునరుద్ఘాటిస్తున్నా. ప్రతి ఇంటిపైనా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసి విద్యుదుత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకు సౌర ప్యానెళ్లు ఉచితంగా ఇస్తాం. పీఎం కుసుం కింద వ్యవసాయ పంపుసెట్ల వద్ద సౌర ప్యానెళ్లు పెట్టుకోవాలి. కేంద్రం ఈ ప్రాజెక్టు కోసం 75 వేల కోట్ల సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించింది. టీడీపీ నేతలు, కార్యకర్తలంతా ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు పెట్టుకోవాలి.

### హెచ్‌ఏఎల్ తరలింపుపై సీఎం స్పష్టత

బెంగళూరులోని హిందూస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్)ను ఆంధ్రకు తరలించాల్సిందిగా తాను కేంద్రాన్ని కోరినట్లు వచ్చిన వార్తలపై మహానాడులో సీఎం స్పష్టత ఇచ్చారు. 'ఏరోస్పేస్ పరిశ్రమకు అనువైన ప్రాంతం అనంతపురం జిల్లా లేపాక్షి. కేంద్రాన్ని అదే అడిగాను. కానీ కర్ణాటకలోని కొందరు నేనేదో హెచ్‌ఏఎల్‌ను తరలించాలని అడిగినట్లు మాట్లాడున్నారు. ఒక రాష్ట్రంలో ఉన్న సంస్థను వేరే తరలించమని నేనెప్పుడూ కోరను. అలా కోరి చెడ్డ పేరు తెచ్చుకోను' అని తేల్చిచెప్పారు.





## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆఫీస్ లో ఎన్ టీ ఆర్ జయంతి వేడుకలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 28:** నంద్యాల పట్టణం బొమ్మలసత్రం లోని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో బుధవారం స్వర్గీయ నందమూరి తారకారామారావు 102 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా గౌరవాధ్యక్షులు శశి శేఖర్ శర్మ, టీడీపీ నాయకులు అజయ్ తదితరులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించి, ఎన్ టీ ఆర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు.ర

## వీర్ సవర్కర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 28** వీర్ సావర్కర్ మే 28, 1883న మహారాష్ట్రలోని భాగూర్‌లో జన్మించాడు. అతను చిన్నప్పటి నుండే భారతదేశ స్వేచ్ఛ పట్ల బలమైన మక్కువను ప్రదర్శించాడు. అతను పూణేలోని ఫెర్గూసన్ కళాశాల నుండి తన విద్యను పూర్తి చేశాడు. తరువాత, అతను న్యాయశాస్త్రం అభ్యసించడానికి లండన్‌కు వెళ్లాడు, అక్కడ అతను ఇండియా హౌస్‌లో చురుకైన సభ్యుడయ్యాడు.1909లో, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా విప్లవాత్మక కార్యకలాపాలలో పాల్గొన్నందుకు సావర్కర్ అరెస్టు అయ్యారు. అతనికి రెండు జీవిత ఖైదులు విధించబడి అండమాన్ మరియు నికోబార్ దీవులలోని సెల్యులార్ జైలుకు పంపబడ్డారు. జైలు శిక్ష అనుభవించినప్పటికీ, అతను చరిత్ర, రాజకీయాలు మరియు సంస్కృతిపై విస్తృతంగా రాయడం కొనసాగించాడు, గణనీయమైన మేధో వారసత్వాన్ని మిగిల్చాడు. కావునా ప్రతి ఒక్కరు వీరసావర్కర్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళదాం అని చెప్పి వీర్ సావర్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి,కార్యదర్శులు శ్రీ మండ్ల గంగాధర్,శ్రీ ప్రసాద్ రాజు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీ తాడి రామక్రిష్ణారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీ చల్లా మధు, జిల్లా రాష్ట్రీయ ధర్మ రక్షాదళ్ అధ్యక్షుడు శ్రీ నవీన్ గౌడ్ మరియు స్వామి రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## మన బుడగజాంగల పిల్లలను చదువనిద్దాం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 28:** మన పిల్లలను బిక్షాటన చైయనియవద్దు ప్రభుత్వం చదివిస్తుంది.బుడగజాంగల జిల్లా అధ్యక్షులు శిరసాల జంబన్న నంద్యాల జిల్లాలో ఎక్కడైనా బుడగజాంగల పిల్లలు కనబడితే వారిని చదివించుటకు ప్రభుత్వము ఎంతో సహాయము చేయుచున్నది. చదువు కొనే వారికీ ఉచితముగా మంచి భోజనము, సబ్బులు,బట్టలు కంప్యూటర్, టైలరింగ్, మినరల్ వాటర్, స్నానానికి వేడినీళ్లు మొదలగు సౌకర్యలు హాస్టల్ నిర్వాహకులు ఏర్పాటు చేసివున్నారు .నంద్యాల పట్టణం వైయస్ నగర్ బుడగ జంగాల హాస్టల్ ఏర్పాటు చేశారు ఈ యొక్క హాస్టల్ ను మన బుడగజాంగల తల్లి దండ్రులు తమ పిల్లలను చేర్పించండి.మగ పిల్లలకు, ఆడపిల్లలకు వేరువేరుగా వసతులు ఏర్పాటు చేశారు. అని జంబన్న తెలిపారు. మన పిల్లలను బిక్షాటన చేయానియొద్దని మనకు ప్రభుత్వం త్వరలో క్యాస్ట్ కూడా వస్తుందని, మన పిల్లలకు ప్రత్యేక హాస్టల్ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు మంజూరు చేసారని మనము సద్వినియోగము చేసుకొని బాగా చదివించాలని ఈరోజు నంద్యాల, ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల, బనగానపల్లె, బేతంచెర్ల బుడగ జంగాల కాలనీలను తిరిగి ప్రచారము చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి శిరసాల సుంకమ్మ, స్టార్ సొసైటీ సిబ్బంది రాజేశ్వరమ్మా, నాగలక్ష్మి, సుబ్బారాయుడు పాల్గొన్నారు.

## ఏదో ఒకరోజు చంద్రబాబును లోకేశ్ గద్దె దించుతారు: పేర్నినాని

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్నినాని సీఎం చంద్రబాబును ఉద్దేశించి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏదో ఒకరోజు చంద్రబాబును ఆయన కుమారుడు, మంత్రి లోకేశ్ గద్దె దించడం ఖాయమని అన్నారు. శిశుపాలుడి పాపాలు పెరిగినట్టు లెక్కకు మించి పాపాలు చేస్తున్నారని అన్నారు. చక్రవడ్డీతో సహా ఆ పాపాలకు పర్యవసానం దారుణాతి దారుణంగా అనుభవిస్తారని తెలిపారు. ఎన్‌టీఆర్‌ను చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని, కాంగ్రెస్ నుంచి పెద్దాయన కాళ్ల వద్దకు చేరిన పెద్ద కోవర్టు అని విమర్శించారు. చంద్రబాబు చేసిన పాపాలు ఊరికే పోవని, ఆ పాపాల వల్లనే పై నుంచి ఎన్‌టీఆర్ లోకేశ్‌తో బాబు కాళ్లు లాగిస్తున్నారని అన్నారు. రేపో మాపో సీఎం కుర్చీలోంచి కూడా లాగేసే రోజు వస్తుందని తెలిపారు.

## ఆకలి రహిత ప్రపంచ దినోత్సవ మెగా సేవా కార్యక్రమం ప్రారంభించిన మలబార్ గోల్డ్ గ్రూప్.

-నేడు ప్రపంచ ఆకలి రహిత దినోత్సవం.-నంద్యాలలో ప్రారంభించిన డాక్టర్ రవికృష్ణ.

-దేశవ్యాప్తంగా ప్రతిరోజు 70 వేల మందికి మలబార్ గోల్డ్ షో రూముల ఆధ్వర్యంలో అన్నదానం.

-కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఆకలి రహిత ప్రపంచ అన్నదానం కోసం 160 కోట్లు కేటాయించిన మలబార్ గ్రూపు.

-మరో 150 కోట్లు విద్య, పర్యావరణ, మహిళా సాధికారత, ఆరోగ్య సేవా కార్యక్రమాల కోసం వెచ్చిస్తున్న మలబార్ గోల్డ్ గ్రూప్.




నంద్యాలలో మలబార్ గోల్డ్ ఆకలి రహిత ప్రపంచ సేవా కార్యక్రమం ప్రారంభిస్తున్న డాక్టర్ రవికృష్ణ




డాక్టర్ రవి కృష్ణ ను సత్కరిస్తున్న మలబార్ గోల్డ్ ప్రతినిధులు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 28:** మే 28వ తేదీ ప్రపంచ ఆకలి రహిత దినోత్సవం సందర్భంగా మలబార్ గోల్డ్ గ్రూప్ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆకలి రహిత ప్రపంచ సేవా కార్యక్రమం లో భాగంగా,బుధవారం నంద్యాలలో శ్రీనివాస్ నగర్ మెయిన్ రోడ్ లో ఉన్న మలబార్ గోల్డ్ షోరూం దగ్గర అన్నదాన సేవలను ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి, ఈ సేవా పథకం పోస్టర్ ను ఆవిష్కరించారు.మలబార్ గోల్డ్ నంద్యాల డైరెక్టర్ మైఈజ్ మాట్లాడుతూ మలబార్ గోల్డ్ గ్రూప్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా తమ లాభాలలో 5 శాతం నిధులు సేవా కార్యక్రమాలకు కేటాయించి అందులో ఆకలి రహిత ప్రపంచ లక్ష్యం తో 160 కోట్లు ఖర్చు పెట్టి ప్రతిరోజు దేశవ్యాప్తంగా 70 వేల భోజనాలు అందజేస్తున్నారని, గత మూడు సంవత్సరాల కాలంలో రెండు కోట్ల 40 లక్షల భోజనాల అందజేయగా,ఈ ఒక్క సంవత్సరమే అంత మందికి భోజనాలు అందజేయాలని మలబార్ గ్రూప్ చైర్మన్ అహ్మద్ నిర్ణయిం తీసుకున్నారని తెలిపారు. అంతేకాకుండా మలబార్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు ఉపకార వేతనాలు,మహిళా సాధికారత, ఉచిత ఆరోగ్య సేవలు, పర్యావరణ పరిరక్షణ తదితర కార్యక్రమాల కోసం మరో 150 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. డాక్టర్ రవి కృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ మలబార్ గ్రూప్ పేదల ఆకలి తీర్చడానికి భారీ సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. నంద్యాలలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణను మలబార్ సంస్థ ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ నంద్యాల డైరెక్టర్ మైఈజ్ , ప్రత్యేక ఆహ్వానితుడిగా వల్లంకొండ జగన్, నంద్యాల షోరూం మేనేజర్లు సుధాకర్, గోపి, ప్రతినిధులు మన్సూర్, కిషోర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగువారి ఖ్యాతిని చాటి చెప్పిన గొప్ప మహనీయులు నందమూరి తారకరామారావు.

-రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేసిన మహోన్నత వ్యక్తి.

-కలెక్టరేట్ లో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 28:** తెలుగువారి ఖ్యాతిని దేశ నలుమూల చాటి చెప్పిన గొప్ప మహనీయ వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు ని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, పర్యాటక శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ తెలుగు ఖ్యాతిని దేశ నలుమూల వ్యాప్తి చేయడానికి నందమూరి తారక రామారావు గారు ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఎన్టీఆర్ గారు గొప్ప నటుడిగా ఎన్నో చిత్రాల్లో నటించారని ఇప్పటికీ కూడా మేజర్ చంద్రకాంత్, మిస్సమ్మ, గుండమ్మ కథ చిత్రాలు అందరి మనస్సుల్లో చిరస్థాయిగా గుర్తు ఉండిపోయాన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ నుండి సమయపాలన, మంచితనం, ఇచ్చిన మాటను తప్పకపోవడం లాంటి సుగుణాలు వారిలో ఎన్నో



ఉన్నాయని...వాటిని యువత స్ఫూర్తిగా తీసుకొని వారి జీవితాలకు అన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా ప్రజల శ్రేయస్సు కోసం పార్టీని స్థాపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. కోస్తా జిల్లాలకు ధీటుగా రాయలసీమ జిల్లాలు ముందుండాలన్న ఆలోచనతో జిల్లాలో పోతిరెడ్డిపాడు, బనకచర్ల ప్రాజెక్టులను నిర్మించి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు అవిరళ కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. జిల్లా సస్యశ్యామలంగా ఉండే విధంగా అప్పట్లో వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశ స్థూల దేశీయోత్పత్తి పెంచడానికి ఎంతో దోహద పడిందన్న విషయాలను రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి వారల నుండి తెలుసుకోవడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. జిల్లాకు కలెక్టర్ గా వచ్చినప్పటి నుండి ఎన్టీఆర్ గురించి ఎన్నో విషయాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉదయాన్నే అధికారులకు ల్యాండ్ లైన్ ద్వారా ఫోన్ చేసి పలు అంశాలపై ఆరా తీసేవారని, ప్రతి వారం సంబంధిత మంత్రిని, ప్రిన్సిపల్ సెక్రటరీలను ఇంటికి ఆహ్వానించి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించేవారని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఎన్టీఆర్ నాయకత్వాన్ని కొనసాగిస్తూ వారి సంతతి రాజకీయ, నటన పరంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. నందమూరి తారక రామారావు పిల్లల నుండి పెద్దల వరకు ఆప్యాయంగా, ఆత్మీయతతో పలకరించేవారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న పద్మశ్రీ నందమూరి తారక రామారావు కి జయంతి వేడుకలకు విచ్చేసిన వారందరికీ కలెక్టర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు సురవ శరణ్యత సంఘం అధ్యక్షుడు గెలివి సహదేవుడు, శ్రీనివాసరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు నందమూరి తారకరామారావు గురించి పలు అంశాలను ప్రస్తావించారు.

అనంతరం బాల్ భవన్ విద్యార్థినిలు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థినిలకు జాయింట్ కలెక్టర్ బహుమతి ప్రధానం చేశారు.

## యోగా సాధనాతో సంపూర్ణ ఆరోగ్యం.

ఆంధ్ర ప్రగతి మహానంది మే 28: యోగా సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని యోగా శిక్షకురాలు వెంకటలక్ష్మి, రంగమ్మ , ఎంపీడీవో మహబూబ్ దౌలా పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో యోగా పై సీతారామపురం, మసీదుపురం, గోపవరం, గాజులపల్లె గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది కి శిక్షణ



కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యోగ సాధన ద్వారా శరీరానికే కాకుండా, మనస్సుకు కూడా ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి యోగా సాధన ఎంతో ముఖ్యమన్నారు.నిత్యం యోగా సాధనతో అనేక రకాలైన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శేఖర్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మహమ్మద్ ఇర్ఫాన్, వెంకటయ్య, సచివాలయ సిబ్బంది మల్లికార్జున, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





# సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని త్రికరణ శుద్ధిగా నమ్మినమహానేత ఎన్టీఆర్.

## -మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 28:** నంద్యాల శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు. నంద్యాల జిల్లా నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు యుగపురుషులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తి శేషులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అధికారం అన్నది అనుభవించడానికి కాదు, ప్రజలకు సేవ చేయడానికి అన్న మానవీయ సిద్ధాంతాన్ని తొలిసారిగా రాజకీయాల్లోకి, పాలనలోకి తెచ్చి ఆచరించి చూపిన మహనీయుడు ఎన్టీఆర్. అప్పటివరకు ఓటు బ్యాంకులుగా పరిగణించబడిన పేదల కడుపులోని ఆకలిని, బతుకులోని కష్టాలని తొంగిచూసిన తొలి రాజకీయనాయకుడు ఎన్టీఆర్. ప్రతి తెలుగువాడు గర్వించేలా సినీ, రాజకీయ రంగాలలో ఒక అసాధారణ చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ విశ్వవిఖ్యాతుని ఆదర్శాలను, సామాన్యుడిగా జన్మించి అసామాన్య చరిత్రను సృష్టించిన మహనీయుడు ఎన్టీఆర్, జనంలో రాజకీయ చైతన్యానికి నాంది పలికి, తెలుగువారి జీవనగతినే మార్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ సంస్కరణల ద్వారానే ఎందరో పేదలకు న్యాయం జరిగిందన్నారు. ఆస్తిలో ఆడపిల్లకు సమాన హక్కు , రెండు రూపాయలకే కిలో బియ్యం , మండల వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజా రంజకమైన పాలన అందించిన నాయకుడు,తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు. పేదవారికి కూడు, గూడు, బట్ట ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారు. సంక్షేమంతో పాటే అభివృద్ధికి, పాలనా సంస్కరణలకు కూడా బాటలు వేశారు. ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు ఎన్టీఆర్ అని రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , ఏ వి ఆర్ ప్రసాద్, దూదేకుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ బాబాన్ , టీడీపీ పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, నంద్యాల మండలం అధ్యక్షులు మునగాల విశ్వనాధ్ రెడ్డి, నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్లు ఖండే శ్యామ్



సుందర్ లాల్, శ్రీదేవి, జైనబి, నాగార్జున పెద్ద ఎత్తున నంద్యాల అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనహృదయనేత ఇరిగెల రాంపుల్లా రెడ్డి జన్మదిన వేడుకలు.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ మే 28:** శిరివెళ్ళలో జననేత ఆళ్లగడ్డ ముద్దు బిడ్డ తాలూకా జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ ఇరిగెల రాంపుల్లా రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. జన సైనికుడు పల్లె సాగర్ ఏర్పాట్లు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ గౌ శ్రీ రాంపుల్లా రెడ్డి గారు వీరి కుటుంబం చల్లగా ఉండాలని దేవునితో ప్రార్థించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించి ప్రజాసేవలో ఇంకా ఎక్కువగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తలారి పెద్ద బాలయ్య, పఠాన్ ఇబ్రహీం ఖాన్, బండెద్దుల ఖాదర్, హుస్సేన్ పీరా, పెసరాయి చాంద్ బాషా, నాగరాజు శెట్టి, సి మధు,జిల్లెల విజయ సింహా రెడ్డి , ముల్లా అక్బర్ బాషా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితులకు అడిషనల్ రిలీఫ్ అందించండి.

## ,-సబ్ డివిజనల్ ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,. కొమ్ముపాలెం శ్రీనివాస్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 28:** నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం, పెట్నికోట గ్రామ, బాధితులను అట్రాసిటీ గురై చనిపోయిన, నరిగిరమాదేవి కుటుంబ సభ్యులు 28- 5- 2025, కలిసి అడిషనల్ రిలీఫ్ గురించి వాస్తవాలు తెలుసుకున్న తర్వాత, మండల ఇంచార్జ్ రెవిన్యూ మెజిస్ట్రేట్ కలిసి ,జీవో నెంబర్ 95 ప్రకారం అడిషనల్ రిలీఫ్, నేటి వరకు అందించని విషయం గురించి తెలియజేయడమైనది . 1995 రూల్స్ 6 (1)(2) జీవో ఎంఎస్ నెంబర్. 117 ప్రకారం, ఐదు అంశాల నివేదికను జిల్లా రెవిన్యూ ఉన్నత అధికారులు పంపాలని చర్చించడం అయినది. ఐదు సెంట్ల ఇంటి స్థలం ,ఐదు ఎకరాలు వ్యవసాయ భూమి, 5000 పింఛన్ , మూడు నెలల నిత్యవసర వస్తువులు అందించే విషయం పైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. మా నివేదికను, నంద్యాల సబ్ డివిజన్ రెవిన్యూ మెజిస్ట్రేట్ కు అందిస్తున్నట్లు కొమ్ముపాలెం శ్రీనివాస్ వెల్లడి చేశారు.

# బహుజన విద్యార్థి సంఘం ఆఫీసులో జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు.

## -నూతన జిల్లా కమిటీ ఎన్నిక.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 28:** ఈ కమిటీలో జిల్లా అధ్యక్షులు డి.పెద్ద స్వామి జిల్లా ఉపాధ్యక్షులు మధు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ అశోక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి సందీప్ , జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ రాజు, జిల్లా కమిటీ నాయకులు అక్బర్ బాషా, మౌలాలి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాలుట్ల రమణ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై ప్రతి ఒకరు నిరంతరం పోరాటం చేయాలనీ, పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థుల హక్కుల పైన అదేవిధంగా బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఆయన అన్నారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యల పైన హాస్టల్ లో ఉన్న సమస్యలపై మరియు కాసుమోటిక్ ఛార్జ్ లు పెంచాలని, ఫ్రీజు రిమెంబర్సిమెంట్ విడుదల చేయాలనీ, విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేయడం జరిగింది. మరియు ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అధిక ఫీజులకు పాల్పడుతూ విద్యను వ్యాపారంగా మారుస్తున్న ప్రవేట్ ప్రవేట్ సంస్థ యాజమాన్యాలపై బహుజన విద్యార్థి సంఘం పోరాటం చేయాలని ఆయన అన్నారు.

# తారకరామారావు చేసిన కృషి ఎనలేనిది.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు.



**ఆంధ్ర ప్రగతినంద్యాల జిల్లా/ మహానంది మే 28:** నందమూరి తారకరామారావు చేసిన కృషి ఎనలేనిదని, అలాంటి మహోన్నత మైన వ్యక్తిని చరిత్రలో మరొకరిని చూడలేమని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ 102వ జయంతి పురస్కరించుకొని మహానందిలోని ఎన్టీఆర్ విగ్రహానికి భారీ గజమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మహానంది తహశీల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ రీ సర్వే తహశీల్దార్ కామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నందమూరి తారకరామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆనాడు చేసిన అనతి కాలంలోనే దీర్ఘకాలికంగా బడుగు బలహీన వర్గాల మేలుకు ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు.తెలుగుదేశం పార్టీని దిన దిన అభివృద్ధి చేస్తూ ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా ఎన్డిఏ కూటమిలో తెలుగుదేశం పార్టీ చంద్రబాబు హయాంలో ప్రత్యేక పాత్ర పోషిస్తుందన్నారు.బడుగు బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తెచ్చిన ఘనత ఎన్టి రామారావుకే దక్కుతుందని, ఎన్టీఆర్ తెలుగు చలనచిత్ర రంగంలో అగ్రగామిగా, మాజీ ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కంచర్ల శివ, సర్పంచ్ అస్లాం భాష,మండల క్లస్టర్ ఇంచార్జీలు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, కాకర్ల శివ, గాజులపల్లె మహేశ్వర్ రెడ్డి, రవి స్వామి, పాశం శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమలో అభివృద్ధి, సంక్షేమానికి మహానాడులో తీర్మానాలు చేయాలి.

## -రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యతనివ్వాలి. -ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను వెంటనే అమలు చేయాలి. -సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 28:** రాయలసీమలో అభివృద్ధి, సంక్షేమానికి మహానాడులో తీర్మానాలు చేయాలని, రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యతనివ్వాలని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. నంద్యాల జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఒక కీలకమైన దశ, దిశను ఈ మహానాడులో ప్రకటించాలని, అలాగే మహానాడులో రాయలసీమకు నీటి వనరులు అందించే హంద్రీ - నీవా,గాలేరు - నగరి, సిద్దేశ్వరం అలుగు, గుండ్రేవుల ప్రాజెక్టులను పూర్తి చేసేలా తీర్మానాలు చేయాలన్నారు. అలాగే సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, ప్రజలతో మమేకమయ్యేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సిపిఐ పార్టీ ప్రతి మూడు సంవత్సరాలకోసారి రాష్ట్ర మహాసభలను జరుపుకుంటుందని, అందులో భాగంగా ఆగస్టు 22 నుండి 25వ తేదీ వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని, అలాగే జాతీయ మహాసభలు చండీగఢ్ లో సెప్టెంబర్ 25, 26 తేదీల్లో జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.ముచ్చటగా మూడవసారి గెలిచి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రాంతీయ పార్టీలను భయపెట్టి లొంగ దీసుకుంటున్నారని ఆరోపించారు. 2014 నుండి నేటి వరకు ప్రజలను మభ్యపెట్టి కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతుందని ఆరోపించారు. గత వైకాపా ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టులో వారి నాయకులు విచ్చలవిడిగా ఇసుక దోపిడీ చేసి అన్నమయ్య ప్రాజెక్టు వరదల్లో కొట్టుకుపోయేలా చేశారని ఆరోపించారు. వాటి పునర్నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పహల్గాంలో తీవ్రవాదులు దాడి చేసి ఇన్ని రోజులైనా ఆ తీవ్రవాదులను పట్టుకోవడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పినందువల్లే యుద్ధం నిలిపివేశారని, ట్రంప్

కుమారులేమో పాకిస్తాన్ తో చేతులు కలిపి వేలకోట్ల రూపాయల వ్యాపారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల కోసం మోడీ ఎవరినైనా బలి తీసుకుంటారని ఆరోపించారు. మతసామరస్యం, లౌకికవాదం కోసం సిపిఐ రాష్ట్రంలో, దేశంలో అన్ని వర్గాల ప్రజలకు, వృత్తుల వారికి అండగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని ముప్పాళ్ళ నాగేశ్వరావు పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రధాని మోడీ పాలన బయట పల్లకి మోత, ఇంట్లో ఈగల మోత అన్నట్లు ఉందన్నారు. మనదేశంలో 60 శాతం మంది రైతులు వ్యవసాయాధారిత పంటలు పండిఅంటున్నారని, మరి అటువంటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా, స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను అమలు చేయకుండా, రైతుల కోసం నల్ల చట్టాలను తెచ్చి వారి ఆత్మహత్యలకు కారణమయ్యారని ఆరోపించారు. గత పది సంవత్సరాలలో 3 లక్షల 50వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని వజ్రాలవ్యాపారులు, బడా పారిశ్రామికవేత్తలు, అదానీ, అంబానీ లాంటి బడా బాబులకు 20 లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు 40 సంవత్సరాల అనుభవం ఉందని అంటాడని, మరి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఎందుకు అమలు చేయాలని నిలదీశారు. తిరిగి ఖలీఫ్ సీజన్ వస్తుందని, ఇప్పటికీ విత్తనాలు పూర్తిగా లేవని ఆయన ఆరోపించారు. మహానాడులో జరుగుతున్న కడపలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, కడపలో స్టీల్ ప్లాంట్ ను నిర్మించాలని, వలసల నివారణకు చర్యలు తీసుకోవాలని తీర్మానించాలని ఆయన కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో నిలిపివేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని, బెంగళూరు-హుబ్లీ, కర్నూల్ నుండి ప్రస్తుత రాజధాని విజయవాడకు రైళ్ళను నడపాలని, గతంలో రద్దు చేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులకు పలు వినతులు ఇచ్చామని, కేంద్రం రైల్వే శాఖ ద్వారా రైళ్లను పునరుద్ధరించే వరకు ఈ ఉద్యమం ఆగదన్నారు.

# మహిళల భద్రతకు “శక్తి వాట్సప్ నంబర్” 7993485111 పై విస్తృత అవగాహన.

**-శక్తి యాప్ రిజిస్ట్రేషన్ ద్వారా విస్తృత ప్రయోజనాల గురించి అవగాహన కల్పిస్తున్న శక్తి టీం బృందాలు.**

**-రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని విస్తృత అవగాహన.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ మే 28:** ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో నంద్యాల పట్టణ కేంద్రంలోని శక్తి టీం బృందాల సహకారంతో నంద్యాల పట్టణ కేంద్రంలోని ముఖ్యమైన కూడళ్ళు, షాపింగ్ మాల్స్ లలో మహిళల భద్రతకు 7993485111 పభుత్వం వారు ఏర్పాటు చేసిన వాట్స్ యాప్ గురించి, శక్తి ఆప్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి మరియు ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాలు, అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన టోల్ ఫ్రీ నంబర్ల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళలు మరియు చిన్నారుల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖతీసుకొచ్చిన “శక్తి” యాప్ అత్యంత ప్రజాదరణ పొందిన సంగతి విదితమే.



మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తూ “ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్” శక్తి వాట్సప్ నంబర్ 7993485111 అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నంబరు కాల్ (వీడియో, నార్మల్ కాల్), మేసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. 24/7 ఈ నంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. సాంకేతికత సహాయంతో మహిళలు మరియు చిన్నారులపై జరిగే అఘాయిత్యాలకు చెక్ పెట్టడం జరుగుతుందని తెలిపారు.

కావున నంద్యాల జిల్లాలోని ప్రతి ఒక్క మహిళ పభుత్వం వారు మహిళల భద్రతకు 7993485111 ఏర్పాటు చేసిన వాట్స్ యాప్ నెంబర్ కలిగి ఉండాలని మరియు శక్తి యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ లో నుండి డౌన్లోడ్ చేసి సెల్ఫోన్ లలో నిక్షిప్తం చేసుకోవాలని తద్వారా ఆపద సమయంలో తక్షణ సహాయం కొరకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. అనంతరం ఈ యాప్ ను ఏ విధంగా ఉపయోగించాలి అనేది వివరించడం జరిగింది. అనంతరం ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలు అనగా బాల్య వివాహాలు, గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ , సైబర్ క్రైమ్ , రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాలు రవాణాచేసిన ,వినియోగించిన, అమ్మిన చట్ట ప్రకారం నేరంగా పరిగణించబడుతుందని కావున మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎవరైనా వాటిని వినియోగించిన సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని మీ వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.

సైబర్ నేరాల గురించి తెలియజేస్తూ సెల్ ఫోన్లలో తెలియని వ్యక్తుల నుండి వచ్చే అవాంఛిత సందేశాలు లింకులను క్లిక్ చేయకూడదని, మరియు మీ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు ఎవరితోను షేర్ చేయరాదని ఎవరైనా ఫైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి సహాయం పొందవచ్చునని తెలియజేశారు.

# పోలీసుల కళ్లుగప్పి రిమాండ్ ఖైదీ పరార్

జగిత్యాల,: పోలీసులను ఓ రిమాండ్ ఖైదీ బురడీ కొట్టించాడు. కోర్టు ఆవరణలో కుటుంబసభ్యులతో మాట్లాడుతూనే.. పోలీసుల కండ్లుగప్పి పరారయ్యాడు. ఈ ఘటన జగిత్యాల జిల్లాలో చోటు చేసుకుంది. పరారీలో ఉన్న నిందితుడు కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కుటుంబసభ్యులను వివరాలు అడిగి పలు ప్రాంతాల్లో వెతుకుతున్నారు. కస్టడీ నుంచి ఖైదీ తప్పించుకోవడం జగిత్యాల జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జగిత్యాల సబ్ జైలులో పెగడపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన జున్ను ప్రసాద్ రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. గల్ఫ్ పంపిస్తానని మోసం చేసిన కేసుల్లో అరెస్ట్ అయి జగిత్యాల సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఇటీవలే అతడిపై కొడిమ్యాల పోలీస్ స్టేషన్లో మరో కేసు నమోదైంది. జగిత్యాల సబ్ జైలులో ఉన్న ప్రసాద్‌ను విచారణలో భాగంగా మంగళవారం కొడిమ్యాల పోలీసులు పీటీ-వారెంట్‌తో తీసుకెళ్లి జగిత్యాల కోర్టులో హాజరుపర్చారు. కేసు పరిశీలించిన మెజిస్ట్రేట్ నిందితుడు ప్రసాద్‌కు రిమాండ్ విధించారు.

-----

# వివాహేతర సంబంధంతో ఆత్మహత్య

గద్వాల,: వివాహేతర సంబంధం ఆత్మహత్యకు దారితీసింది. ఈ కారణంగా ఒకరు ఆత్మహత్య చేసుకోగా, మరొకరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న సంఘటన జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజోలికి చెందిన మహిళ (32)కు భర్త, కుమార్తె ఉన్నారు. ఇదే గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న పుల్లన్నతో మహిళకు వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ నెల 12న ఇద్దరూ గ్రామం విడిచి వెళ్లిపోయారు. ఈ ఘటనపై అప్పట్లో స్థానిక పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది.కుమార్తెను చూడాలనిపించి మహిళ.. ఈనెల 25న గ్రామానికి వచ్చి ఇష్టపూర్వకంగానే అతనితో వెళ్లినట్లు- పోలీసుల ఎదుట చెప్పింది. దీంతో ఇద్దరినీ పోలీసులు ఇళ్లకు పంపించారు. ఈ క్రమంలో రెండు కుటుంబాల మధ్య గొడవలు జరగడంతో 27న పుల్లన్న ఎలుకల మందు తాగడంతో కర్నూలు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ విషయం తెలియడం, మరో వైపు భర్త కూడా తీవ్రంగా బాధపడుతుండటంతో మనస్తాపానికి గురైన మహిళ.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు- ఎస్ఐ తెలిపారు.

-------

# మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ

## దండుగులను అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్,:మేడ్చల్ జిల్లాలోని షాపూర్‌నగర్‌లో మావోయిస్టు పేరుతో బెదిరింపు లేఖ కలకలం సృష్టించింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరుడి కుటు-ంబాన్ని లేఖలో లక్ష్యంగా చేసుకున్నారు. రూ.50 లక్షలు ఇవ్వకపోతే కూన రవీందర్‌గౌడ్ కుమారుడు కూన రాఘవేందర్ గౌడ్‌ను చంపుతామని అందులో పేర్కొన్నారు. రెండు ఇళ్లను బాంబులతో పేల్చేస్తామని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తి ఇంటి ముందు వస్తువులు ధ్వంసం చేసి అక్కడ లేఖను ఉంచారు. ఈ క్రమంలో జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్టుల లేఖ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 21న మావోయిస్టుల పేరుతో నిందితులు లేఖ రాశారు. వారిని కూన రాఘవేందర్‌గౌడ్ ఇంట్లో అద్దెకు ఉంటున్న రాజు, అతడి స్నేహితుడిగా గుర్తించారు. నిందితుల వద్ద నాటుబాంబులు, 3 సెల్‌ఫోన్లు, 2 బెదిరింపు లేఖలను స్వాధీనం చేసుకున్నారు. నాటుబాంబులను వారు విజయనగరంలో కొనుగోలు చేసినట్లు తెలిసింది. కారుపై ఎరుపు రంగు టవల్‌లో లేఖ పెట్టి వెళ్లిపోయారు. ఘటన ఈ నెల 21న జరిగినట్లు- రాఘవేందర్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల్లో ఓ వ్యక్తి మాస్క్ ధరించి వచ్చినట్లు- గుర్తించారు. తాజాగా నిందితులను గుర్తించి అరెస్టు చేశారు.

# రంగాపురం గ్రామం లో నేటికీ అంటరానితనం.!

**-ఆ గ్రామంలో ఎస్సీలకు ప్లాట్లు అమ్మకపోవడమే ఇందుకు నిదర్శనం**

**-కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ తో సత్కరించిన తప్పని కుల వివక్షత**

**-జిల్లా ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షుడు అనిల్ మాదిగ.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 28:** బేతంచర్ల మండలం ఆర్ ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో నేటికీ అంటరానితనం ఉందని ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అనిల్ మాదిగ బుధవారం ఓ ప్రకటన లో తెలిపారు. ఆయన మాట్లాడుతూ... స్థానిక గ్రామంలో అంటరానితనం, కుల , వివక్షత పోలేదు రూపం మాత్రమే మార్చింది అనేదానికి నిలువెత్తు సాక్ష్యం ఎస్సి లకు ఫ్లాట్లు అమ్మకపోవడమే అని అయన అన్నారు. ఎస్సి,ఎస్టీ బడుగు బలహీన వర్గాల పై కుల వివక్షత



చూపిస్తున్న వారిపై ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి,వారిని కట్టినంగా శిక్షించాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగాపురం గ్రామం లో కుల వివక్షత బైట పడింది, గ్రామం లో ఉన్న కొందరు అగ్రకులస్థులు ఫ్లాట్ లు వేశారని,ఆ ఫ్లాట్ లు కొనడానికి అదే గ్రామం కి చెందిన ఎస్సి లు పోతే, ఎస్సి లకు మేము ఫ్లాట్ లు అమ్మము అని వారు చెప్పి వెనుక కు పంపారని బాధితులు తెలిపారు. ఈ విషయం ఎమ్మార్పీఎస్ తీవ్ర స్థాయి తో స్పందించింది, స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా గ్రామలో కుల వివక్షత, అంటరానితనం ఉండటం చాలా బాధ కారణం అన్ని, కుల వివక్షత వాళ్ళ ఎస్సి లకు ఫ్లాట్ లు అమ్మకుండా అవమానపరిచిన వారిపై, ఎస్సి,ఎస్టీ కేసు నమోదు చేసి ఇలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా చట్టపరమైన చర్య లు తీసుకోవవాలని, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అనిల్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎమ్మెస్ ఎఫ్ నాయకులు రామకృష్ణ, మధు, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో

# జిల్లా కలెక్టర్ సతీమణి కాన్పు

**పాల్వంచ ఆంధ్ర ప్రగతి:** పాల్వంచవైద్య ఆసుపత్రి లో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ జీతేష్ వి పాటిల్ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యంపై నమ్మకం పెంచాలని కలెక్టర్ దంపతులు తెలిపారు.



## చురుకుగా కదులుతున్న రుతుపవనాలు...

# ఏపీకి భారీ వర్ష సూచన

**,మే 28 ఆంధ్ర ప్రగతి:**

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వాతావరణ శాఖ ముఖ్యమైన సమాచారం అందించింది. నైరుతి రుతుపవనాలు బుధవారం (మే 28) నాటికి రాష్ట్రమంతటా పూర్తిగా విస్తరించాయని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. ఈ పరిణామంతో రానున్న రెండు రోజుల పాటు కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని, దీనికి తోడు బలమైన ఈదురు గాలులు కూడా వీస్తాయని ఆయన తెలిపారు.ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా గోదావరి, నాగావళి, వంశధార నదులకు ఆకస్మిక వరదలు సంభవించే ప్రమాదం ఉందని కూర్మనాథ్ హెచ్చరించారు. ఈ నదీ పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు గ్రామాల ప్రజలు తక్షణమే అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. వరద ప్రభావిత జిల్లాల అధికార యంత్రాంగానికి ఇప్పటికే అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశామని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది.

రాష్ట్ర హెూం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు, నదీ తీరాలు, సరస్సులు, చెరువులు, కాలువల సమీపంలోని ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలియజేసింది. ఈ హెచ్చరిక బోర్డులపై సురక్షితంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సహాయం కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ల సమాచారాన్ని స్పష్టంగా ప్రదర్శించాలని కూడా సూచించారు.

**రానున్న రెండు రోజులకు వర్ష సూచన**

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, రేపు (మే 29, గురువారం) శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అదేవిధంగా, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడే సూచనలున్నాయని కూర్మనాథ్ వివరించారు. ఇక శుక్రవారం (మే 30) నాడు అల్లూరి సీతారామరాజు, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం తెలిపింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు వాతావరణ శాఖ హెచ్చరికలను గమనిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# తిరుపతిలో అధునాతన బస్టాండ్..!

**-ఏపీలోనే నెంబర్ వన్ కాంప్లెక్స్.**

**-గాలిగోపురం టెంపుల్ ఆకారంలో కాంప్లెక్స్.**

**-పది అంతుస్థల భవనాలు**

**-పదో అంతస్తుపై హెలిప్యాడ్.**

**-బస్టాండు నలువైపులా రోడ్లు.**

**-సకల సౌకర్యాల కల్పన.**



**ఆంధ్ర ప్రగతి తిరుపతి మే 28:** తిరుపతిలోని తిరుమల శ్రీవారి దర్శనం కోసం ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అన్నీ సౌకర్యాలు ఒకేచోట లభించేలా తిరుపతిలో కోసం కొత్త బస్టాండ్ రాబోతోంది. ప్రస్తుత బస్టాండ్ స్థానంలోనే అత్యాధునిక అల్ట్రా మోడల్ బస్ టెర్మినల్ నిర్మించనున్నారు. భక్తులకు అన్ని వసతులు ఒకే చోట అందించేలా ఇది ఉంటుంది. దాదాపు రూ.500 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఇందులో బస్టాండ్‌తో పాటు హెూటళు ్లు, రెస్టారెంట్లు, డార్మెటరీలు కూడా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ స్థలాన్ని ఇవ్వనుండగా కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ కొంత పెట్టుబడి పెడుతుంది. ప్రైవేటు సంస్థ ద్వారా మిగిలిన నిధులను సమకూరుస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని ప్రతిబింబించేలా దీని డిజైన్ ఉంటుంది. ప్రస్తుతం ఉన్న తిరుపతి బస్టాండ్ 13.18 ఎకరాల్లో ఉంది. కొత్త టెర్మినల్‌ను 12.19 ఎకరాల్లో నిర్మిస్తారు. ప్రస్తుత బస్టాండ్‌కు మూడు వైపులా రోడ్లు ఉన్నాయి. కొత్త టెర్మినల్‌కు మాత్రం నాలుగు వైపులా రోడ్లు ఉండేలా డిజైన్ చేశారు. కొత్త బస్టాండ్‌లో రెండు అంతస్తుల సెల్లార్ ఉంటుంది. ఈ సెల్లార్‌లో బైక్‌లు, కార్లు పార్కింగ్ చేయడానికి ఉపయోగిస్తారు. గ్రౌండ్ ఫ్లోర్ మొత్తం బస్టాండ్‌కు కేటాయిస్తారు. ఇక్కడ 98 ప్లాట్‌ఫామ్‌లతో పెద్ద బస్టాండ్ ఉంటుంది. అంతేకాదు, 50 బస్సులు పార్కింగ్ చేయడానికి, ఎలక్ట్రిక్ బస్సుల ఛార్జింగ్ కోసం కూడా ఏర్పాట్లు చేస్తారు. మొదటి, రెండో అంతస్తుల్లో కొంత భాగాన్ని ఆర్టీసీ కార్యాలయాలకు ఇస్తారు. మిగిలిన స్థలంలో ఫుడ్‌కోర్టులు, దుకాణాలు ఉంటాయి. మూడో అంతస్తును సర్వీసుల కోసం వదిలేస్తారు. అంటే భవనానికి సంబంధించిన విద్యుత్ పనులు, సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ వంటివి ఇక్కడ ఉంటాయి. నాలుగు నుంచి ఏడో అంతస్తు వరకు హెూటళ్లు, రెస్టారెంట్లు, డార్మెటరీలు, ఇతర వ్యాపార అవసరాలకు ఉపయోగిస్తారు. ఎనిమిది, తొమ్మిది, పదో అంతస్తుల్లో బ్యాంకులు, ప్రభుత్వ లేదా ప్రైవేటు సంస్థల కార్యాలయాలు ఉంటాయి. పదో అంతస్తు పైన హెలికాప్టర్ దిగడానికి హెలిప్యాడ్ కూడా నిర్మిస్తారు. మొత్తం మీద 1.54 లక్షల చదరపు అడుగుల మేర బిల్డింగ్ ఉంటుంది. ఈ ప్రాజెక్టులో ఆర్టీసీ విలువైన స్థలాన్ని ఇస్తున్నందున పెట్టుబడి పెట్టడం లేదు. నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ కొంత, కాంట్రాక్ట్ సంస్థ కొంత పెట్టుబడి పెడతాయి. ప్రాజెక్టు పూర్తయ్యాక హెూటళ్లు, రెస్టారెంట్లు, డార్మెటరీలు, బ్యాంకులు, కార్యాలయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆర్టీసీ, నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్‌కాంట్రాక్టర్ సంస్థ పంచుకుంటాయి. ఎవరికి ఎంత వాటా వస్తుందనేది ఒప్పందం చేసుకుంటారు. బస్టాండ్ నిర్మాణం జరిగే సమయంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూస్తారు. ప్రస్తుత బస్టాండ్‌ను రెండు, మూడు చోట్లకు మారుస్తారు. కొన్ని బస్సులను మంగళం డిపోకి పంపుతారు. అలిపిరి దగ్గర టీటీడీ స్థలం, తిరుచానూరు మార్గంలో కొన్ని చోట్ల తాత్కాలిక బస్టాండ్లు ఏర్పాటు చేస్తారు.



# ముంబయి జట్టులోకి బెయిర్ స్టో

025 ఐపీఎల్ ప్లేఆఫ్స్ మ్యాచ్?లపై క్లారిటీ వచ్చేసింది. క్వాలిఫయర్? 1లో పంజాబ్- ఆర్సీబీ, ఎలిమినేటర్? మ్యాచ్?లో గుజరాత్- ముంబయి తలపడనున్నాయి. నాలుగు జట్లు ఛాంపియన్?గా నిలవడమే లక్ష్యంగా ప్లేఆఫ్స్? బరిలో దిగనున్నాయి. ఈ నేపథ్యంలో ముంబయి ఇండియన్స్?కు కాస్త ఊరటనిచ్చే వార్త.ప్లేఆఫ్స్ పోరు?లో ముంబయి జట్టులో టీ20 స్టార్ ప్లేయర్ బరిలో దిగనున్నాడు. ఆల్?రౌండర్? విల్ జాక్స్? స్థానాన్ని ఇంగ్లాండ్ ప్లేయర్ బెయిర్ స్టో భర్తీ చేయనున్నాడు. ఇప్పటికే ముంబయి క్యాంప్?లో చేరిన బెయిర్ స్టో, నెట్స్?లో తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ముంబయి తమ సోషల్ మీడియా అకౌంట్?లో పోస్ట్ చేసింది. మే 30న గుజరాత్?తో జరగనున్న ఎలిమినేటర్ మ్యాచ్?లో బెయిర్ స్టో బరిలో దిగడం పక్కా! ఇది ముంబయికి కలిసొచ్చే అంశం. దీంతో ముంబయి ఫ్యాన్స్? ఫుల్ ఖుషి అవుతున్నారు.సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మతో కలిసి బెయిర్ స్టో ఓపెనింగ్ చేసే ఛాన్స్ ఉంది. తొలి బంతి నుంచే హిట్టింగ్ ప్రారంభించే రోహిత్?తో బెయిర్ స్టో జతకట్టనుండడం అభిమానుల్లో అంచనాలు పెంచేస్తోంది. అటు రోహిత్- ఇటు బెయిర్ స్టో ధనాధన్ ఇన్నింగ్స్?తో జట్టుకు మంచి ఆరంభం ఇవ్వాలని ముంబయి ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కాగా, గతేడాది జరిగిన మెగా వేలంలో బెయిర్? స్టో అన్?సోల్డ్?గా మిగిలి పోయాడు. వేలంలో అతడిని ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. తాజాగా ఈ టోర్నీలో ఆడే ఛాన్స్ దక్కింది. విల్ జాక్స్?కు రిప్లేస్?మెంట్?గా ముంబయి బెయిర్ స్టోను తీసుకుంది. అతడు రూ. 5.25 కోట్లకు ముంబయి జట్టుతో చేరాడు.కాగా, ముల్లాన్?పుర్ వేదికగా మే 30న గుజరాత్- ముంబయి మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్?లో నెగ్గిన జట్టు క్వాలిఫయర్ 2కు అర్హత సాధిస్తుంది. ఓడిన టీమ్ టోర్నీ నుంచి ఎలిమినేట్ అవుతుంది.

# ఆర్సీబీ అభిమానుల్లో కొత్త ఆశలు



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. ఈ సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచి, క్వాలిఫైయర్ 1 ఆడేందుకు అర్హత సాధించింది. ఆర్సీబీ చరిత్రను పరిశీలిస్తే, ప్రతిసారి పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచిన సందర్భంలో ఫైనల్‌కు చేరుకుంది. ఇది ఆర్సీబీ అభిమానుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది.ఆర్సీబీ ఐపీఎల్ చరిత్రలో మూడుసార్లు (2009, 2011, 2016) ఫైనల్‌కు చేరుకుంది. ఈ మూడు సందర్భాల్లోనూ లీగ్ దశలో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచింది. ఆర్సీబీ లీగ్ దశలో రెండవ స్థానంలో నిలిచి, డెక్కన్ ఛార్జర్స్ (అప్పటి హైదరాబాద్ ఫ్రాంచైజీ)తో ఫైనల్‌లో తలపడింది. 2011 సీజన్: ఆర్సీబీ లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచి, చెన్నై సూపర్ కింగ్స్ తో ఫైనల్‌లో ఆడింది. 2016 సీజన్: ఆర్సీబీ లీగ్ దశలో రెండవ స్థానంలో నిలిచి, సన్‌రైజర్స్ హైదరాబాద్ తో ఫైనల్‌లో పోటీపడింది.ఈ మూడు సందర్భాల్లోనూ ఆర్సీబీ టైటిల్ గెలవలేకపోయినా, ఫైనల్‌కు చేరుకుంది. ఈసారి కూడా టాప్ 2లో నిలవడంతో, ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకుంటుందనే అంచనాలు బలంగా ఉన్నాయి.ఆర్సీబీ ఇప్పుడు పంజాబ్ కింగ్స్ తో క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఆర్సీబీ నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఒకవేళ ఓడినా, క్వాలిఫైయర్ 2లో ఎలిమినేటర్ విజేతతో మరో అవకాశం లభిస్తుంది. ఆర్సీబీ అభిమానులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ట్రోఫీ ఈసారి దక్కుతుందేమో చూడాలి.

# 58 మందిలో వైభవ్ సూర్యవంశీదే అగ్రస్థానం



ఐపీఎల్ 2025 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ సంచలన ప్రదర్శనతో క్రికెట్ ప్రపంచాన్ని అబ్బురపరిచాడు. కేవలం 14 ఏళ్ల వయసులో గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్‌లో అతను చేసిన శతకం ఎన్నో రికార్డులను బద్దలు కొట్టింది. ముఖ్యంగా, తన శతకంలో అతను బౌండరీల ద్వారా సాధించిన పరుగుల శాతం ప్రపంచంలోనే అత్యధికంగా నిలిచి, 58 మంది సెంచరీ హీరోల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వైభవ్ సూర్యవంశీ కేవలం 38 బంతుల్లో 101 పరుగులు (7 ఫోర్లు, 11 సిక్సర్లతో) సాధించి, ఆర్ఆర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతని ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 94 పరుగులు కేవలం బౌండరీల ద్వారానే రావడం విశేషం. అంటే, తన శతకంలో 93% పరుగులు బౌండరీల ద్వారానే సాధించాడు. ఇది ఐపీఎల్ చరిత్రలో ఏ బ్యాట్స్‌మెన్ సెంచరీలోనైనా బౌండరీల ద్వారా సాధించిన అత్యధిక పరుగుల శాతంగా మారింది.ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 58 మంది బ్యాట్స్‌మెన్ సెంచరీలు సాధించారు. ఈ 58 మందిలో వైభవ్ సూర్యవంశీ తన శతకంలో అత్యధిక బౌండరీ పర్సంటేజీతో అగ్రస్థానంలో నిలిచాడు. ఈ రికార్డును సాధించడం ద్వారా అతను తన సహచర ఆటగాడు యశస్వి జైస్వాల్ రికార్డును బద్దలు కొట్టాడు.

# లక్నో చెత్త రికార్డు నమోదు

ఐపీఎల్ 2025 చివరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఆర్సీబీ చేతిలో 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. 227 పరుగులు చేసినప్పటికీ రిషబ్ పంత్ కెప్టెన్సీలోని లక్నో జట్టు ఈ దారుణమైన ఓటమిని చవిచూసింది. ఈ క్రమంలో లక్నో జట్టు బౌలింగ్ ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు. ఐపీఎల్ చరిత్రలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇంత పెద్ద లక్ష్యాన్ని ఛేదించడం ఇదే తొలిసారి. అదే సమయంలో ఈ మ్యాచ్‌లో ఓటమి తర్వాత ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు పేరు మీద చెత్త రికార్డు నమోదైంది.ఈ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో రిషబ్ పంత్ 118 పరుగులతో అజేయంగా నిలిచాడు. అయినప్పటికీ లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లు ఈ భారీ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయారు. ఆర్సీబీ 18.4 ఓవర్లలోనే ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో గెలిచి ఆర్సీబీ క్వాలిఫయర్-1కి చేరుకుంది. అదే సమయంలో ఈ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ మూడు సార్లు 200 కంటే ఎక్కువ స్కోరు చేసింది. ఆ మూడు సార్లు కూడా లక్నో జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు ఐపీఎల్ చరిత్రలో మూడు సార్లు 200 కంటే ఎక్కువ స్కోరు చేసిన తర్వాత కూడా ఓడిపోయిన మొదటి జట్టుగా లక్నో సూపర్ జెయింట్స్ నిలిచింది. ఈ సీజన్ లో ముందుగా మార్చి 24న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై లక్నో 209 పరుగులు చేసింది. కానీ లక్నో జట్టు ఆ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయింది. ఢిల్లీ ఆ మ్యాచ్‌లో విజయం సాధించింది. దీని తర్వాత రెండోసారి లక్నో సూపర్ జెయింట్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై 205 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసిన కెప్టెన్ రిషబ్ పంత్ తన ఐపీఎల్ కెరీర్‌లో రెండో సెంచరీని సాధించాడు. ఐపీఎల్‌లో ఈ అద్భుతమైన సెంచరీని రిషబ్ పంత్ ఏడేళ్ల తర్వాత చేశాడు.

# కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించడం మానేస్తా...

**• లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్**

ఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ ఈ సీజన్‌లో పెద్దగా ఆకట్టుకోలేదు. తాజాగా ెంగళూరుతో మ్యాచ్‌లో సెంచరీ మినహా, పంత్? చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. భారీ ంచనాలతో దిగిన పంత్ 14 మ్యాచ్?ల్లో 24.45 సగటుతో కేవలం 269 పరుగులే చేసి, భిమానులను తీవ్ర నిరాశ పర్చాడు. ఇక లఖ్‌నవూ మ్యాచ్‌లు ముగిశాయి. వచ్చే నెలలో ీమ్ఇండియా ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ నేపథ్యంలో రిషభ్ పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు ేశాడు.కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించడం మానేస్తానని అన్నాడు. కాస్త బ్రేక్ తీసుకొని, ంగ్లాండ్?తో ఐదు టెస్టుల సిరీస్? కోసం మళ్లీ ప్రాక్టీస్ మొదలు పెడతానని చెప్పాడు. కాగా, ఈ ిరీస్?కు బీసీసీఐ ఇటీవల భారత జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు శుభ్?మన్ గిల్ కెప్టెన్?, పంత్ ైస్ కెప్టెన్?గా ఎంపికయ్యాడు. ఈ సిరీస్ జూన్ 13 నుంచి ఆగస్టు 04 వరకు జరగనుంది.'ఐపీఎల్ ోర్నీ త్వరలోనే ముగుస్తుంది. ఆ తర్వాత టీమ్ఇండియా, ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ ేపథ్యంలో నేను కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించను. ఆ తర్వాత ఇంగ్లాండ్ టెస్టు సిరీస్?కు ిపేర్ అవుతాను. ప్రతి మ్యాచ్‌లోనూ బాగా ఆడాలనే అనుకుంటాను. కానీ, అన్నిసార్లు మనం నుకున్నట్లు జరగదు. బెంగళూరుతో మ్యాచ్‌లో నాకు మంచి ప్రారంభం దక్కింది. దీన్ని భారీ న్నింగ్స్?గా మార్చాలి అనుకున్నా. నేను ఇప్పటికీ ఉత్తమ ప్లేయర్ల నుంచి నేర్చుకుంటూనే ుంటున్నాను' అని పంత్ ఆర్సీబీ మ్యాచ్ అనంతరం మాట్లాడాడు.ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనున్న ారత జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్). రిషభ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, ాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ ురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, ర్ష్‌దీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్



# టికెట్ల కోసం హెచ్‌సీఏ సెక్రటరీ బెదిరింపులు



**• హెచ్ సీఏ వర్సెస్ సన్ రైజర్స్ వివాదం..**

**• అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తి**

సన్ రైజర్స్ హైదరాబాద్, హెచ్ సీఏ జట్ల మధ్య జరిగిన వివాదం మరో మలుపు తిరిగింది. ఈ వివాదంపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విజిలెన్స్ విచారణలో విస్తుపోయే నిజాలు తెలిశాయి. హెచ్‌సీఏ అక్రమాలపై సంచలన విషయాలు బయటపడ్డాయని సమాచారం. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తయిందని, ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ అదనపు టికెట్ల కేటాయింపు వ్యవహారంలో విచారణ జరిగిన విషయం తెలిసిందే. హెచ్‌సీఏ సెక్రటరీ జగన్మోహన్ రావు సన్ రైజర్స్ ఫ్రాంచైజీ పై ఒత్తిడి తీసుకొని వచ్చినట్లు నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేసినట్లు సమాచారం. నిజానికి ఇప్పటికే ప్రతి మ్యాచ్ కు సంబంధించి పది శాతం టికెట్లను ఎస్ఆర్‌హెచ్ ఫ్రీగా ఇస్తోంది. మరో 10 శాతం టికెట్లు కావాలని యాజమాన్యంపై సెక్రటరీ ఒత్తిడి తెచ్చినట్లు ఎస్ఆర్‌హెచ్ ఆరోపించింది.. ఇక నిబంధనలకు మించి ఫ్రీగా 10 శాతం టికెట్లు అదనంగా ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ యజమాన్యం తేల్చి చెప్పగా, ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారని తెలుస్తోంది. హెచ్‌సీఏ ద్వారా రిక్వెస్ట్ పెడితే టికెట్లు ఇచ్చేందుకు ఒప్పుకుందని తెలుస్తోంది. తనకు వ్యక్తిగతంగా 10% టికెట్లు కావాలని జగన్మోహన్ డిమాండ్ చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఎస్ఆర్‌హెచ్ టికెట్లు ఇవ్వకపోవడంతో మ్యాచ్‌ల సందర్భంగా ఫ్రాంచైజీని సెక్రటరీ.. ఇబ్బందుల గురిచేశారు . లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీలకు తాళాలు కూడా వేశారు. ఎస్ఆర్‌హెచ్‌ను హెచ్ సీఏ పెద్దలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా విజిలెన్స్ నివేదికలో నిర్ధారణ అయింది. కాగా.. హెచ్‌సీఏపై చర్యలకు విజిలెన్స్ ఆదేశించగా, తాజాగా విచారణ పూర్తయి, నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. పాసుల విషయంలో హెచ్ సీఏ ఇబ్బందులు పెడుతున్నట్లు ఫ్రాంచైజీ వర్గాలు ఆరోపణలు చేశాయి. ఇందుకు సంబంధించిన ఒక మెయిల్ కూడా బహిర్గతమైంది. అలాగే, పాసుల కోసం హెచ్?సీఏ తమను బెదిరింపులకు గురి చేసిందని యాజమాన్యం సంచలన ఆరోపించింది.




## ఆకట్టుకుంటున్న 'మిరాయ్' టీజర్

కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జ, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మిరాయ్'. తాజాగా ఈ చిత్రం టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. 'జరగబోయేది మారణహోమం శిధిలం కాబోతుంది అశోకుడి ఆశయం' అంటూ మొదలైన టీజర్ ఆసక్తిగా సాగింది. నాలుగు పుస్తకాలు, వంద ప్రశ్నలు, ఒక కర్ర అంటూ తేజ సజ్జ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. మంచుకొండల్లో పెద్ద పక్షి నుంచి తప్పించుకుంటూ వెళ్లడం, రైలుపై నుంచి పరుగులు పెడుతూ చేసే సాహస సన్నివేశాలు బాగున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్ మూవీపై అంచనాలు పెంచాయి. మొత్తంగా ఈ టీజర్ మాత్రం ఊహించని రీతిలో ఉందని చెప్పాలి. ఒక్క మాటలో చెప్పాలంటే మరో ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఉన్నారని చెప్పవచ్చు. అలాగే పాన్ ఇండియా లెవెల్లో దుమ్ము లేపేలా ఈ టీజర్ కనిపిస్తుంది. నెగిటివ్ షేడ్ లో మంచు మనోజ్ ఆశ్చర్యపరిస్తే, తేజ సజ్జ హను మాన్ తర్వాత మరోసారి మంచి సినిమా ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. ఈ విజువల్ వండర్ సెప్టెంబర్ 5న విడుదల కానుంది.

# 'హరిహర వీరమల్లు' నుంచి 'తార తార' సాంగ్ వచ్చేసింది

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తాజా చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచరస్ నుంచి మరో పాటను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇప్పటికే విడుదలైన 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో', 'అసుర హననం' సాంగ్స్ శ్రోతులను ఆకట్టుకున్నాయి.తాజాగా హీరోయిన్ నిధి అగర్వాల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'తార తార నా కళ్లు.. వెన్నెల పూత నా ఒళ్లు' అంటూ సాగే ఈ పాటకు శ్రీహర్ష లిరిక్స్ అందించగా... లిప్సిక, ఆదిత్య అయ్యంగార్ ఆలపించారు. నిధి అగర్వాల్ తన అందాలతో ఆకట్టుకుంది.ఈ మూవీని రెండు పార్టులుగా తెరకెక్కించనుండగా.. ఫస్ట్ పార్ట్ 'హరిహర వీరమల్లు: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో జూన్ 12న వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ కానుంది. పవన్ సరసన హీరోయిన్‌గా నిధి అగర్వాల్ నటించగా.. అనుపమ్ ఖేర్, బాబీ డియోల్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్తా, సునీల్, నాజర్, కబీర్ సింగ్, సుబ్బరాజు తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఎ.దయాకర్‌రావు మూవీని నిర్మిస్తున్నారు. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి బాణీలు అందించారు.




# ముంబయిలో 'ఓజీ'
## స్టైలిష్ లుక్‌లో పవన్..

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం జెట్ స్పీడ్‌తో తాను ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేస్తూ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఇందులో భాగంగానే ఒక్కో సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' షూటింగ్‌ను పూర్తి చేశారు. ఈ మూవీ అన్ని పనులు పూర్తి చేసుకుని జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక మరో మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ 'ఓజీ'. ఇందులో పవన్ పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ పాత్రలో కనిపిస్తుండటంతో అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, వీడియో సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. 'అలాంటోడు మళ్లీ వస్తున్నాడంటే' అంటూ సాగే పాటకు విపరీతమైన క్రేజ్ వచ్చింది. ఇక ఈ మూవీ షూటింగ్ విషయానికి వస్తే.. ప్రస్తుతం 'ఓజీ' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇది చివరి దశకు చేరుకుంది. కొన్ని సన్నివేశాలు పవన్ పై చిత్రీకరించి షూటింగ్‌ను క్లోజ్ చేయనున్నారు. ఇందులో భాగంగానే తాజా షూటింగ్‌లో పవన్ పాల్గొన్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో జరుగుతోంది. దీంతో ముంబయి వీధుల్లో పవన్ సందడి చేశారు. గ్యాంగ్ స్టర్ గా కొత్త లుక్‌లో పవర్‌స్టార్ అదరగొట్టారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. యువ దర్శకుడు సుజిత్ తెరకెక్కిస్తున్న ఓజీలో పవన్ సరసన హీరోయిన్‌గా ప్రియాంక మోహన్ నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను దసరా కానుకగా సెప్టెంబర్ 25న విడుదల చేయనున్నట్లు ఇటీవలే మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే.



## షష్టిపూర్తి ఒక ఎమోషనల్ ఫ్యామిలీ సినిమా : హీరో రూపేష్



ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం షష్టిపూర్తి ఈ నెల 30న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓ తండ్రి, కొడుకుల మధ్య ఉన్న భావోద్వేగ సంబంధాలను, కుటుంబ విలువలను చక్కగా చూపించే ఈ సినిమా సెంటిమెంట్, ప్రేమ, అనుబంధాల మేళవింపుతో సాగనుంది. ఈ సినిమాకు దర్శకుడిగా పవన్ ప్రభా పరిచయమవుతుండగా, హీరోగా రూపేష్ నటించడమే కాకుండా, నిర్మాతగానూ వ్యవహరించారు. ఈ సినిమా విషయంలో రూపేష్ తన పర్సనల్ బాండింగ్ ను షేర్ చేసుకున్నారు. మొదట ఈ కథలో తనకున్న పాత్రకు కొత్త నటుడిని తీసుకుందామనుకున్నప్పటికి, స్క్రిప్ట్ చదివిన తరువాత తనకే ఆ పాత్ర బాగా సూటవుతుందని భావించి స్వయంగా నటించేందుకు ముందుకు వచ్చారు. నిర్మాతగా మాత్రమే కాదు, నటుడిగా తనలోని భావోద్వేగాలను వ్యక్తీకరించడంలో వచ్చిన అనుభవం మరింత సంతృప్తినిచ్చిందని చెప్పారు. ఇది కేవలం కథకు అనుబంధంగా తీసిన సినిమా కాదు, ప్రతి కుటుంబంలో ఎదురయ్యే అనుభూతులను తాకేలా రూపొందించబడి ఉండడం విశేషం. సంగీత దిగ్గజం ఇళయరాజా అందించిన బాణీలు ఇప్పటికే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కథలో ఉన్న భిన్న భావోద్వేగాలకు అనుగుణంగా ఒక్కో పాటకు వేర్వేరు వర్షన్లు రూపొందించడం విశేషం. ఈ అపూర్వమైన మ్యూజిక్ కోలాబరేషన్‌కి సాహిత్యరచయిత చైతన్య ప్రసాద్ కృషిని ప్రత్యేకంగా గుర్తించిన రూపేష్, కృతజ్ఞతలు తెలిపారు. సినిమా ప్రేమికులకు మాత్రమే కాదు, మ్యూజిక్ లవర్స్‌కు కూడా ఇది ఓ ప్రత్యేక అనుభవంగా నిలవబోతోంది.



## బ్యాక్ టు బ్యాక్ హిట్‌తో
# మీనూ మేడం బిజీ బిజీ

టాలీవుడ్‌లో ప్రస్తుతం మీనాక్షి చౌదరి టైం నడుస్తోంది. రాబోయే రోజుల్లో యంగ్ స్టార్ హీరోలకు జోడీగా ఈ అమ్మడు నటించబోతుంది. గత ఏడాదిలో లక్కీ భాస్కర్ సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది ఆరంభంలో వెంకటేష్‌తో కలిసి అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా, వెంకటేష్ మాజీ ప్రియురాలు అయిన మీనూ పాత్రలో ఈమె నటించి మెప్పించింది. ముఖ్యంగా మీనాక్షి చౌదరి అందంతో పాటు, అభినయం తో మెప్పించింది.గత ఏడాది ఆరంభంలో గుంటూరు కారం సినిమాలో నటించింది. ఆ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా కనిపించడంతో పాటు, ఆ సినిమా హిట్ కాకపోవడంతో మీనాక్షి చౌదరికి నిరాశే మిగిలింది. ఆ తర్వాత తమిళ్ సూపర్ స్టార్ విజయ్‌తో కలిసి ది గోట్ సినిమాలోనూ నటించింది. ఆ సినిమాతో తమిళనాట కూడా ఈమెకు మంచి గుర్తింపు దక్కింది. అయితే లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు సూపర్ హిట్ కావడంతో టాలీవుడ్‌లోనే ఈమెకు ఎక్కువగా ఆఫర్లు వచ్చాయి. ప్రస్తుతం ఈమె రెండు క్రేజీ సినిమాల్లో ఈమె నటిస్తుంది. ఆ రెండు సినిమాల్లో ఒకటి ఈ ఏడాది విడుదల కానుండగా, మరోటి వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.నవీన్ పొలిశెట్టి హీరోగా రూపొందుతున్న అనగనగా ఒక రాజు సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యి చాలా రోజులు అయింది. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను నిర్మిస్తున్న నేపథ్యంలో అంచనాలు మరింత పెరిగాయి. ఆ మధ్య నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ల వీడియో ఒకటి బయటకు వచ్చింది. వీరిద్దరికి సరి జోడీ అంటూ అంతా ప్రశంసించారు.

## థియేటర్ల బంద్ చిన్న విషయం కాదు..
### ఎవరో మిస్ గైడ్ చేశారు: రాజేంద్రప్రసాద్



టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ తాజా పరిణామాలపై స్పందించారు. థియేటర్ల బంద్ అనేది చిన్న విషయం కాదన్నారు. ఎవరో తప్పుడు వార్తలను సృష్టించి మిస్ గైడ్ చేశారని అన్నారు. ఈ మేరకు తన తాజాగా చిత్రం 'షష్టిపూర్తి' ప్రీరిలీజ్ వేడుకలో ఈ అంశంపై స్పందించారు. మే 30న ఈ మూవీ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... "థియేటర్లు మూసేయడం అనేది ఒకరు చెబితే చేసేది కాదు. అది సమష్టిగా తీసుకోవాల్సిన నిర్ణయం. ఎవరో కావాలనే వార్తలను సృష్టించి మిస్ గైడ్ చేశారు. చివరకు అది నిలబడలేదు కదా. ఇలాంటివి సృష్టించిన వారిని కనిపెడితే ఈ సమస్యకు ఫుల్‌స్టాప్ పడుతుంది. థియేటర్లను బంద్ చేస్తామనే మాట చిన్నది కాదు. ఇలాంటివి ఇంకెప్పుడూ జరగకూడదని కోరుకుంటున్నాను. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ విషయంలో బాధ్యత తీసుకుని దీని వెనుక ఎవరున్నారో కనిపెట్టాలని కోరడం హర్షించదగ్గ విషయం. ఇక, నేను ఎప్పుడూ డబ్బు సంపాదన కోసం సినిమాలు చేయలేదు. ఒకవేళ నేను సంపాదించిన డబ్బును కొందరు హీరోలు పెట్టుబడులు పెట్టినట్లు పెట్టి ఉంటే ఈపాటికి హైదరాబాద్, మద్రాసులలో వేల కోట్ల రూపాయల ఆస్తులు ఉండేవి. నేను సంపాదన గురించి పట్టించుకోకుండా కేవలం మంచి సినిమాలు చేశాను. పవన్ కల్యాణ్ నాకు తమ్ముడితో సమానం. కానీ, ఇప్పటివరకు ఆయన సినిమాల్లో నటించడం ఎందుకో కుదర్లేదు. త్వరలోనే ఆ అవకాశం రావాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

## 'కన్నప్ప' నుంచి శ్రీకాళహస్తి సాంగ్ విడుదల

మంచు విష్ణు ప్రధాన పాత్రలో బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'కన్నప్ప'. ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మూవీ పోస్టర్లు, పాటలు, టీజర్లు, ట్రైలర్ కన్నప్పపై భారీ అంచనాలు నెలకొల్పాయి. ఇక, ఈ మూవీ ద్వారా మోహన్ బాబు మనవరాళ్లు, విష్ణు కూతుళ్లు అరియానా, వివియానా కూడా తెరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వారి తాలూకు పోస్టర్లను మేకర్స్ విడుదల చేశారు. ఇక, ఈ చిత్రంలో భాగంగా ఈ సోదరిమణులు శ్రీకాళహస్తి స్థలపురాణాన్ని వివరించే లిరికల్ వీడియోను తాజాగా చిత్రబృందం విడుదల చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఈ పాటను రిలీజ్ చేశారు.కాగా, ఈ చిత్రంలో రెబల్ స్టార్ ప్రభాస్ అతిథి పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. అలాగే మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు.

